

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## మాజీ సిఎంతో ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి భేటీ



**నెల్లూరు,ఆగస్టు2 ప్రభాతవార్త-విద్య :** రాష్ట్ర మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో తూర్పురాయలసీయ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం తాడేపల్లిలోని ఆయన నివాసంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ,మాజీ సిఎంను పుష్పగుచ్చాలు అందించి, శాలువాలు కప్పి సత్కరించారు. అనంతరం జిల్లాకు సంబందించిన పలు రాజకీయ అంశాలు, జిల్లాలో పార్టీ బలోపేతానికి చేయ్యాల్సిన కృషి, దాడుల నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత, తదితర అంశాలపై ఎమ్మెల్సీతో జగన్ చర్చించారు.

## అబ్దుల్ అజీజ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మోషే



**కందుకూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త :** నెల్లూరు కార్పొరేషన్ మాజీ మేయర్ మరియు నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్‌ను నెల్లూరు నగరంలోని హరినాథపురంలో గల క్యాంపు కార్యాలయం నందు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి ప్రభుత్వం తరపున ఇచ్చే నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత కల్పించాలని కోరినట్లు నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు. స్పందించిన అబ్దుల్ అజీజ్ తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి అండగా నిలిచి వారికి పార్టీ పదవులలో ప్రభుత్వ నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత ఉండేలా చూస్తామని భరోసా కల్పించినట్లు మోషే మీడియాకు సమాచారం ఇచ్చారు.

## ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఖాతాలపై ప్రశ్నించిన ఎంపి వేమిరెడ్డి



**నెల్లూరు రూరల్, ఆగష్టు 2, ప్రభాతవార్త :** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి శుక్రవారం లోక్ సభలో ఆయుష్మాన్ భారత్ పథకానికి సంబంధించి పలు ప్రశ్నలు వేశారు. దేశంలో 65 కోట్ల మంది నమోదైన ఆయుష్మాన్ భారత్ పథకానికి సంబంధించి వివరాలు ఆరా తీశారు. ఈ పథకం కింద నమోదవుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని చెప్పారు. ఈ నేపథ్యంలో ఆయుష్మాన్ భారత్ పథకం కింద ఏడాదికి ఒక కుటుంబానికి రూ. 5 లక్షలుగా ఉన్న కవరేజీని రూ. 15 లక్షలకు పెంచే ప్రతిపాదనలు ఉన్నాయా? ఉంటే వాటి వివరాలు కోరారు. అలాగే ఆయుష్మాన్ భారత్ పథకంలో ప్రజల ఆరోగ్య వివరాలు, వారి ఆరోగ్య రికార్డులు, వాటి భద్రతకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. అదే విధంగా జులై 2024 వరకు ఆంధ్రప్రదేశ్‌లో 4 కోట్లకు పైగా ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఖాతాలు సృష్టించబడ్డాయా, ఉంటే నెల్లూరు జిల్లాలో 17.7 లక్షల ఖాతాలు మాత్రమే సృష్టించబయన్నది వాస్తవమేనా అని ప్రశ్నించారు. ఈ ప్రశ్నలకు కేంద్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ. నడ్డా, సహాయ మంత్రి అనుప్రియ పటేల్ లోక్‌సభలో సమాధానమిచ్చారు.

## దగదర్తి విమానాశ్రయం శంఖుస్థాపన స్థలాన్ని పరిశీలించిన మంత్రులు



**దగదర్తి, ఆగస్టు 2 ప్రభాతవార్త :** దగదర్తి వద్ద 2019 సంవత్సరం జనవరి 6న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అంతర్జాతీయ విమానాశ్రయం కోసం శంఖుస్థాపం చేసిన స్థలాన్ని , వేసిన స్థూపాన్ని మంత్రులు బి.సి.జనార్దన్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, అధికారులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విమానాశ్రయం పనులు నిలిచిపోవడానికి గల కారణాలు, పనులు ప్రారంభించడానికి అవసరమైన చర్యలపై అధికారులతో మంత్రులు చర్చించారు. విమానాశ్రయానికి సంబంధించిన స్థలాలు,వాటికి సంబంధించిన కొన్ని సమస్యలను జిల్లా కలెక్టర్,రెవెన్యూ అధికారులు మంత్రులకు వివరించారు.ఆ సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కలెక్టర్‌ను ఆదేశించారు. రానున్న ఐదేళ్లలో నెల్లూరు జిల్లాకు విమానాశ్రయాన్ని తెచ్చేందుకు తనవంతు కృషి చేస్తానని మంత్రి ఆనం తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జెడి నాగేశ్వరరావు, ఎడి శ్రీనివాసులు, ఆర్‌అండ్‌బి ఇన్‌చార్జ్ ఎస్ఇ మురళీకృష్ణ, కావలి ఆర్డీవో శీనానాయక్, ఎపి మారిటైం బోర్డు అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సాల్మాన్‌పురంలో దొంగను పట్టుకున్న గ్రామస్తులు





**బుచ్చి ఆగష్టు 2 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలం లోని సాల్మాన్‌పురంలో చోరి యత్నానికి ప్రయత్నించిన వ్యక్తిని గ్రామస్తులు పట్టుకున్నారు. సాల్మాన్‌పురంలో నివాసం ఉంటున్న గోరు కృష్ణారెడ్డి బుధవారం తనకుమారుని వద్దకు హైదరాబాద్‌కు వెళాడు. ఇది గమనించిన ఆగంతకుడు గురువారం అర్ద రాత్రి కృష్ణారెడ్డి ఇంటి తలుపులు పగలగొడుతుండగా పక్కనే నివాసం ఉంటున్న కొందరు గ్రామస్తులు గమనించి ఆదొంగను పట్టుకున్నారు.దొంగకు దేహశుద్ది చేసి బుచ్చి పోలీసులకు అప్పగించారు.

## ఏపీలో నూతన వైద్య కళాశాలల పరిస్థితి ఏంటీ?



**నెల్లూరు రూరల్, ఆగస్టు 2, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వ పథకం ఎస్టాబ్లిష్మెంట్ ఆఫ్ న్యూ మెడికల్ కాలేజస్ అటాచ్డ్ విత్ ఎక్సిస్టింగ్ హాస్పిటల్, డిస్ట్రిక్ట్ కింద ఏపీలో కాలేజీల ఏర్పాటు

**లోక్ సభలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నకు కేంద్ర సహాయ మంత్రి సమాధానం :** నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లోక్ సభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్త వైద్య కళాశాలల ఏర్పాటు పై పలు ప్రశ్నలు వేశారు. గత ఐదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం ఏయే జిల్లాల్లో కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపిందో ఆ వివరాలు వెల్లడించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనల నుండి ఎన్ఎంసి ఆమోదించిన కొత్త వైద్య కళాశాలల వివరాలు, వాటి ప్రస్తుత పరిస్థితిపై ఆరా తీశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏదైనా మెడికల్ కాలేజీకి సంబంధించి అనుమతి పత్రాలు తిరస్కరణకు గురయ్యాయా? అలా అయితే దానికి గత కారణాలు తెలియజేయాలని కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నలకు కేంద్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ప్రభుత్వ లేదా ప్రైవేట్ వైద్య కళాశాలలు లేని ప్రాంతాలు, జిల్లాలకు ప్రాధాన్యత ఇస్తూ ఎస్టాబ్లిష్‌మెంట్ ఆఫ్ న్యూ మెడికల్ కాలేజస్ అటాచ్డ్ విత్ ఎక్జిస్టింగ్ హాస్పిటల్ డిస్ట్రిక్ట్ అనే కేంద్ర ప్రాయోజిత పథకాన్ని నిర్వహిస్తోందన్నారు. ఈ పథకం కింద ఈశాన్య, ప్రత్యేక కేటగిరీ రాష్ట్రాలకు 90:10 నిష్పత్తిలో, ఇతర రాష్ట్రాలకు 60:40 నిష్పత్తిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మధ్య నిధుల పంపకం ఉంటుందని కేంద్ర సహాయ మంత్రి చెప్పారు. ఈ పథకం కింద మొత్తం 157 మెడికల్ కాలేజీలకు మూడు దశల్లో అనుమతులు ఇచ్చినట్లు చెప్పారు. మూడో దశను 2019 ఆగస్టులో ప్రారంభించగా పిడుగురాళ్ల, పాడేరు, మచిలీపట్నం, ఏలూరు, మార్కాపురం, పులివెందుల, విజయనగరంలో వైద్య కళాశాలల ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఏడు ప్రతిపాదనలు వచ్చాయని తెలిపారు. వీటిల్లో పిడుగురాళ్ల, పాడేరు, మచిలీపట్నం ఆసుపత్రుల ఏర్పాటుకు ఆమోదం లభించిందన్నారు. నేషనల్ మెడికల్ కమిషన్ వివరాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 13 వైద్య కళాశాలలు గత ఐదేళ్లలో లెటర్స్ ఆఫ్ పర్మిషన్ కోసం ఎన్ఎంసికి దరఖాస్తు చేశాయన్నారు. వీటిలో 6 వైద్య కళాశాలలు లెటర్స్ ఆఫ్ పర్మిషన్ పొందినట్లు కేంద్ర సహాయ మంత్రి సమాధానమిచ్చారు.

## బాధ్యతలు స్వీకరించిన రూరల్ డిఎస్పి



**నెల్లూరు క్రైం, ఆగస్టు 2, ప్రభాత వార్త :** నెల్లూరు రూరల్ డిఎస్పిగా ఘట్టమనేని శ్రీనివాసరావు శుక్రవారం రూరల్ డిఎస్పి కార్యాలయంలో బాధ్య తలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలోని స్టేషన్లలో ఫిర్యాదుదారుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తా నని హామీని ఇచ్చారు.

# మత్స్యకారుల సంక్షేమమే టిడిపి ప్రభుత్వ ధ్యేయం !

### 3 నెలల్లో జువ్వలదిన్నె హార్బర్ పెండింగ్ పనుల పూర్తిపై దృష్టి !!

### మంత్రులు బి.సి.జనార్దన్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి



**బిట్రగుంట, ఆగస్టు 2 ప్రభాతవార్త :** మత్స్యకారుల సంక్షేమానికి చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఎప్పుడూ కట్టుబడి పనిచేస్తుందని రాష్ట్రరోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బి.సి.జనార్దన్‌రెడ్డి తెలిపారు. బోగోలు మండలం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ వద్ద నిలిచిపోయిన పనులు, పూర్తయిన పనులను పరిశీలించేందుకు మంత్రి శుక్రవారం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ వద్దకు విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రులకు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడి (కావ్య కృష్ణారెడ్డి) ఘనస్వాగతం పలికారు .అనంతరం మంత్రి జనార్దన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. 2014-19 ప్రభుత్వ హయాంలో మత్స్యకారుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు, ప్రాజెక్టులు తెచ్చారన్నారు. వాటిలో జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ఒకటన్నారు. కృష్ణపట్నం పోర్టు నిర్మాణం పూర్తయితే ఆ ప్రాంతంలో అనేక మంది మత్స్యకారులు ఉపాధి కోల్పోతారనే ముందుచూపుతో చంద్రబాబు జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌కు శంఖుస్థాపన చేశారన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం జువ్వలదిన్నె హార్బర్‌ను నిర్వీర్యం చేసిందన్నారు. ఈ హార్బర్‌ను వేరొక ప్రాంతానికి మారుస్తామని చెప్పి మత్స్యకారులను మనోవేదనకు గురి చేశారన్నారు. 5 ఏళ్ళ పాటు పనులను ఎక్కడికక్కడ నిలిపివేశారన్నారు. 2024లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే పెండింగ్ ప్రాజెక్టులపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టారన్నారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో నిలిచిపోయిన పనులను పూర్తి చేసి సంబంధిత వర్గాలకు వాటిని అందించాలని ముఖ్యమంత్రి సూచించారన్నారు. ఈ హార్బర్ వద్ద నిలిచిపోయిన ప్రతి పనిపై అధికారుల వద్ద పూర్తి స్థాయిలో వివరాలు సేకరించామన్నారు. వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళతామన్నారు. రానున్న మూడు నెలలో పెండింగ్ పనులు ఏ విధంగా పూర్తి చేయాలో కసరత్తు చేస్తామన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను అతి తక్కువ సమయంలోనే మత్స్యకారులకు కానుకగా అందించేందుకు ముఖ్యమంత్రి సంసిద్ధంగా వున్నారన్నారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్ర అభివృద్దికి పూర్తిగా దూరమైందన్నారు. గత ఐదేళ్ళలో ఒక్క ప్రాజెక్టును కూడా జగన్ పూర్తి చేయడానికి ఇష్టపడలేదన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ కొన్ని వేల మందికి జీవనాధారమన్నారు. దీన్ని కూడా జగన్ ప్రభుత్వం మంటగలపాలని ప్రయత్నం చేసిందన్నారు. నెల్లూరు జిల్లాలో గతంలో చంద్రబాబు దగదర్తి విమానాశ్రయానికి శ్రీకారం చుట్టారన్నారు. దీన్ని కూడా జగన్మోహన్‌రెడ్డి నిలిపివేశాడన్నారు. జగన్మోహన్‌రెడ్డి అభివృద్ది కార్యక్రమాలను నిలిపివేయడంపై తప్ప, పూర్తిచేయడంపై ఏనాడూ దృష్టిసారించలేదన్నారు. నెల్లూరు జిల్లాలో రామాయపట్నంపోర్టు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్, దగదర్తి విమానాశ్రయం, కృష్ణపట్నం పోర్టు వంటి అనేక గొప్ప ప్రాజెక్టులు వున్నాయన్నారు.ఈ జిల్లాకు మూడు జాతీయ రహదారులు అనుసంధానమై వున్నాయన్నారు.ఈ ప్రాజెక్టులు పూర్తయితే నెల్లూరు జిల్లాకు అనేక పెట్టుబడులువస్తాయన్నారు.ఈ విషయాలన్ని ముఖ్యమంత్రితో చర్చించి రాష్ట్రాభివృద్దిని ముందుకు తీసుకెళ్లేందుకు మా వంతు కృషి చేస్తామని తెలిపారు.



### పెండింగ్ పనులపై అధికారులతో మంత్రులు సమీక్ష...

జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పెండింగ్ పనులపై మంత్రులు రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బి.సి.జనార్దన్‌రెడ్డి, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిలు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు, స్థానిక ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, స్థానిక టిడిపి నేతలు, తదితరులతో జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బన్ వద్ద సమీక్ష నిర్వహించారు. పెంగింగ్‌లో వున్న పనులు, పూర్తయిన పనుల వివరాలన్నింటిపై కూలంకషంగా చర్చించారు. పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు అవసరమైన వివరాలన్నింటిపై రిపోర్టు తయారు చేసి ఇవ్వాలని మంత్రులు అధికారులను ఆదేశించారు. మత్స్యకారులకు మెరుగైన బోట్లు అందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. దీని కోసం ప్రభుత్వం నుంచి ఏమేమి మత్స్యకారులకు చేయగలమో అవన్ని చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఫిషింగ్ హార్బర్ వద్ద పూర్తయిన పనులు, పూర్తి చేయాల్సిన పనులను మంత్రులు, అధికారులు పరిశీలించారు. అవసరమైన మార్పులు, చేర్పులపై అధికారులకు మంత్రులు ఆదేశాలు జారీ చేశారు.

# 2025 జూన్ నాటికి రామాయపట్నం పోర్టు పూర్తి చేస్తాం

### ఇక నుంచి ప్రతి నెల పోర్టు పనులపై సమీక్ష





**గుడ్లూరు, ఆగష్టు 2, ప్రభాతవార్త :** రామాయపట్నం పోర్టు పనులపై వచ్చే ఏడాది జూన్ కల్లా పూర్తి చేస్తామని రాష్ట్ర రోడ్ల భవనాలు మరియు పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామానారాయణరెడ్డి శుక్రవారం సాయంత్రం రామాయపట్నం పోర్టును సందర్శించారు. ముందుగా అధికారులతో సమీక్ష నిర్వహించి పనులు పురోగతిని తెలు సుకున్నారు. అక్కడే అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం నిర్మాణ పనులను పరిశీలించి మీడియాతో మాట్లాడారు. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి, నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, జిల్లా కలెక్టర్ ఆనంద్, కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి, రాష్ట్ర ఉన్నతాధికారులు, పోర్టు అధికారులు పాల్గొన్నారు. బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రామాయపట్నం పోర్టు చంద్రబాబు చిరకాల వాంచ అని, ఈ ప్రాంతాన్ని సంపూర్ణంగా అభివృద్ది చేయాలన్న ఉద్దేశంతో 2019లో చంద్రబాబు మేజర్ పోర్టుకు శంకుస్థాపన చేశారని వెల్లడించారు. పోర్టు అంచనా వ్యయం 4,929 కోట్లు కాగా ఇప్పటికి 1100 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా కేవలం 51 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయని చెప్పారు. మాకూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక పెండింగ్ ప్రాజెక్టులు, పోర్టులపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఆయన ఆదేశాలతో జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్, రామాయపట్నం పోర్టు, దగదర్తి ఎయిర్ పోర్టులను శుక్రవారం పరిశీలించినట్లు చెప్పారు. ఇక నుంచి ప్రతి నెల రామాయపట్నం పోర్టు పనులపై సమీక్ష చేస్తామని, అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడి వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తి స్థాయిలో పోర్టు నుంచి కార్యాకలాపాలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రామాయపట్నం పోర్టు విషయంలో తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ రాబోయే ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేసేలా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్, రామాయపట్నం పోర్టు పనులను ఏడాదిలోగా దగదర్తి ఎయిర్‌పోర్టు పనులను తరువాత ఆరు నెలల్లోగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఇవన్నీ పూర్తయితే నెల్లూరు జిల్లాలో పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని, రాబోయే తరాల భవిష్యత్తు బంగారు మయమవుతుందని అన్నారు. పోర్టు ప్రారంభమైతే విదేశాలకు ఎగుమతులు దిగుమతులతో పాటు భారీ ఎత్తున పరిశ్రమలు ఏర్పాటు అవుతాయని ఆనం తెలిపారు. నెల్లూరు జిల్లాలో ఆంధ్రప్రదేశ్ పటంలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. కొత్త ప్రభుత్వంలో పింఛన్లు అందించలేరని జీతాలు సరిగా ఇవ్వలేరని, వైసీపీ నేతలు అబద్ధపు ప్రచారాలు చేశారని రామనారాయణరెడ్డి విమర్శించారు. కానీ వాలంటీర్లతో సంబంధం లేకుండా ప్రభుత్వ ఉద్యోగులతో గురువారం 99శాతం పింఛన్లు పంపిణీ చేశామని, రాష్ట్ర వ్యాప్తంగా 2700 కోట్లు పింఛన్ల కోసం విడుదల చేసినట్లు వెల్లడించారు. గత ఐదేళ్లలో జరిగిన దానికి భిన్నంగా సకాలంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు అందిస్తుండటం తమ ప్రభుత్వ గొప్పతన అన్నారు. 12 లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని ముంచేసిన జగన్, కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక, ఇప్పటికే నాలుగు సార్లు పోర్టు పరిస్థితిపై ముఖ్యమంత్రి సమీక్ష చేశారన్నారు. ప్రభుత్వం ఏర్పాటు అయిన 55 రోజుల్లోనే మంత్రులను ఇక్కడికి పంపించి వాస్తవ పరిస్థితిని అంచనా వేస్తున్నారని చెప్పారు. కందుకూరు ప్రాంతాన్ని ఇండస్ట్రీయల్ హబ్‌గా తయారు చేస్తామని, రామాయపట్నం పోర్టు పరిధిలో పారిశ్రామిక అభివృద్ధికి అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటామని గతంలో చంద్రబాబు, లోకేష్ హామీ ఇచ్చారని, అందుకు తగ్గట్టుగానే ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంటుందని అన్నారు. పోర్టు కోసం భూములు ఇచ్చిన చేవూరు, రాపూరు, కర్లపాలెం, సాలిపేట రైతులు ఇంకా ఇబ్బందులు పడుతున్నారని, ప్రస్తుతం ఎకరాకు ఇస్తున్న 16 లక్షల నష్టపరిహారం సరిపోదని, దాన్ని రూ.25 లక్షలకు పెంచాలని రైతులు కోరుతున్నారని ఎమ్మెల్యే మంత్రులు దృష్టికి తీసుకెళ్లారు. రైతుల విజ్ఞప్తిపైసానుకూలంగా స్పందించిన ఇద్దరు మంత్రులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. వెనుకబడ్డ కందుకూరు నియోజకవర్గం పట్ల, రామాయపట్నం పోర్టు పట్ల చంద్రబాబు చూపిస్తున్న ప్రత్యేక శ్రద్దకు ఈ ప్రాంత ప్రజల తరపున ఆయనకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆలయ ప్రతిష్టను కాపాడేందుకు తగ్గుతున్నాం

### 18న జనరల్ బాడీనిర్వహించి జమా ఖర్చులు అప్పగిస్తాం

### కన్యకా పరమేశ్వరి ఆలయ గౌరవాధ్యక్షులు ముక్కాల వెల్లడి



**నెల్లూరు,ఆగస్టు2 ప్రభాతవార్త-విద్య :** 130 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ దేవస్థానం ప్రతిష్ట దెబ్బ తినకుండా ఉండేందుకు తామే తగ్గుతున్నామని ఆలయ గౌరవాధ్యక్షులు, ఆర్యవైశ్యసంఘం రాష్ట్ర నాయకులు ముక్కాల ద్వారకానాథ్ పేర్కొన్నారు. శుక్రవారం నవాబుపేటలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అమ్మవారి దేవస్థానం పునఃనిర్మాణ లెక్కలకు సంబందించి ఈనెల 18న సా ్దనిక అమ్మవారి ఆలయంలో ఉదయం 10 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహించటం జరుగుతుందన్నారు. 2018లో ఆలయ పునఃనిర్మాణానికి 4000 మంది సభ్యులు , 500మందికి పైగా దాతలు విరాళాలు అందించారని పేర్కొన్నారు. దాతల సహకారంతో ఆలయాన్ని సురందనందన వనంగా నిరి ్మంచి విమర ్శకుల ప్రశంశలు అందుకోవటం జరిగిందన్నారు. అలాగే సేవేలక్ష్యంగా ఆలయం కోసం పనిచేశామన్నారు. తాము సేకరించిన ప్రతి రూపాయికి లెక్క చెబుతామని, జనరల్‌బాడీలో లెక్కలు పూర్తిగా అప్పగించటం జరుగుతుందన్నారు.గురువారం ఆలయంలో జరిగిన ఘటనలు దురదుష్ట కరమని దీనిపై తాము అమ్మవారికి క్షమాపణలు చెబుతునా ్నమన్నారు. ఆలయ అధ్యక్షులు శ్రీరాం సురేష్ మాట్లాడుతు 2017 నుండి ఇప్పటి వరకు అమ్మవారి ఆలయ అభివృద్దికి శక్తి వంచన లేకుండా కృషిచేయటం జరిగిందన్నారు. 18న నిర్వహించనున్న జనరల్‌బాడీకి అందరూ హాజరుకావాలని కోరారు. సోమిశెట్టి రమేష్,ఓమ్మిన మురళీ,జ్యోతి ప్రసాద్, కళ్యాణి, కామేశ్వరరావు, జనార ్దన్‌రావు, ఆర్వేటి పనింద్ర, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆనార్యోగంతో బాదపడుతున్న పార్టీ నాయకునికి మంత్రి నారాయణ బరోసా



**నెల్లూరు,ఆగస్టు2 ప్రభాతవార్త-విద్య :** గత కొది కాలంగా అనారోగ్యంతో బాదపడుతున్న నగరంలోని 16వ డివిజన్‌కు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు మురళీమోహన్ ను శుక్రవారం రాష్ట్ర పున్సిపల్‌శాఖామాత్యులు పొంగూరు నారాయణ పరామర్శించారు. మంత్రి నేరుగా బాదితుని ఇంటికి చేరుకుని అతని యోగక్షేమాలను అడిగి తెలసుకున్నారు. ఆర్యోగ పరంగా ఏ ఇబ్బందులు ఉన్నా తాను చూసుకుంటామని, అలాగే భాదితుని ఇద్దరు కుమార్తెల భవిష్యత్‌కోసం ఉచిత విద్యను అందిస్తామని బరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాయకులు,కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటామన్నారు. ఎటువంటి ఇబ్బందులు వచ్చినా బాధితులు నేరుగా తనను కలిసి విన్నవించుకోవచ్చన్నారు. పార్టీ కోసం కష్టపడిన మురళీమోహన్ త్వరగా కోలుకోవాలని, ఆయన ఆకాంక్షించారు. బాధితులు మాట్లాడుతు తమను పరామరి ్శంచేందు రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ తమ నివాసానికి రావటం సంతోషంగా ఉందన్నారు. ఆయన ఇచ్చిన బరోసా తమకు చెప్పలేనంత ధైర్యాన్ని అందించిందని ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదరి ్శ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్లపాక అనూరాధ, నారాయణ విద్యాసంస్థల ఏజిఎం విజయభాస్కర్‌రెడ్డి, నాయకులు అజయ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## బిడ్డకు తల్లిపాలు మొదటి టీకా



**ముత్తుకూరు, ఆగష్టు 2, ప్రభాతవార్త** బిడ్డకు తల్లిపాలు మొదటి టీకా అని అంగన్వాడి సూపర్‌వైజర్ అమ్మ న్నెమ్మ అన్నారు. శుక్రవారం తల్లిపాలు వవారోత్స వాలు రెండో రోజు భాగంగా ముత్తుకూరులోని ఎస్టీ కాలనీ లో తల్లులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ జన్మించిన బిడ్డకు అరగంటలోపు తల్లిపాలు పట్టాలని ఇలా పట్టడం వల్ల ఆ పాలల్లో బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని రోగాల భారిన పడకుండా బిడ్డను కాపాడతాయని ఇలా చేయడం వల్ల తల్లికి బిడ్డకి అనుబంధం బలం దుతుందని ఆమె అన్నారు. దీనివల్ల తల్లికి రొమ్ము కాన్సర్ రాకుండా కాపాడుకోవచ్చని ఆరు నెలల కచ్చితంగా తల్లిపాలు బిడ్డకు ఇవ్వాలని ఏడో నెల నుంచి అనుబంధ పోషకాహారంతో పాటు రెండు సంవత్సరాలు తల్లిపాలు కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మాధవి అంగన్‌వాడి కార్యకర్తలు భాగ్యమ్మ, సుప్రజ, అంగన్వాడి హెల్పర్ పి. మల్లెమ్మ, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ జిల్లా కార్యదర్శుల అధ్యక్షులుగా మోహనరావు



**వెంకటాచలం ఆగష్టు 2 ప్రభాతవార్త** పంచాయతీ కార్యదర్శుల సంక్షేమా సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షులుగా ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సెక్రటరీ వేల్ఫర్ అసోషి యన్ స్టేట్ ప్రెసిడెంట్ ఎమ్.రమేష్‌బాబు నెల్లూరు జిల్లా పంచాయతీ కార్యదర్శిల అధ్యక్షులుగా తుమ్మతాటి మోహన్‌రావును నియమించారు.సహ అధ్యక్షులుగా పి.వినోథ్, జనరల్ సెక్రెటరీగా ఎ.కార్తిక్, ట్రెజరర్‌గా గున్నయ్య, ఎన్నికయ్యా రు. మోహన్‌రావు మాట్లడుతూ జిల్లా పంచాయతీ కార్యదర్శిల సమస్యలను పరిష్క రించేందుకు కృషి చేస్తామన్నారు.జిల్లాలో ఉన్న పంచాయతీ కార్యదర్శిలకు ఉన్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికీ తీసుకోని వెళ్లీ సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.దీంతో జిల్లాలోని పలువురు కార్యదర్శిలు మోహన్‌రావును అబీనందించి శుభాక్షాంక్షలు తెలిపారు.

## వెంకటాచలం సిఐగా సుబ్బరావు బాద్యతలు



**వెంకటాచలం ఆగస్టు 2 ప్రభాతవార్త** వెంకటాచలం సిఐగా పి. సుబ్బరావు శుక్రవారం వెంకటాచలం పోలీసు స్టేషన్‌లో సిఐగా భాద్యలు స్వీకరించారు. అనంతరం సిఐ మాట్లడుతూ మండలంలో శాంతి భద్రత పరి రక్షణ కోసం నిరంతం కృషి చేస్తామన్నారు.కసుమూరు దర్గా,గోలగమూడి వెంకయ్య స్వామి అలయాలు వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి యాత్రికలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామ న్నారు. చోరీలు,అల్లరి ముకలపై ఆ సాంఘీక కార్యకలా పాలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు.రాత్రీ వెళ్లలో గస్తీ మరింతగా పెంచుతామన్నారు.అందరి సహకారంతో మండలంలో శాంతి భద్రతలకు విఘాగతం లేకుండా చేస్తామన్నారు.పలువురు రాజకీయ నాయకలు సిఐను కలిసి శుభాక్షాంక్షలు తెలిపారు.

## శ్రీ సాయి స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాల విద్యార్థుల అవగాహన సదస్సు



**కావలి రూరల్, ఆగస్టు 2 ప్రభాతవార్త** వరల్డ్ బెస్ట్ ఫీడింగ్ వీక్స్ సందర్భంగా కావలి జమ్ములపాళెం శ్రీ సాయి స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాల విద్యార్థుల బృందం, ఉపాధ్యాయులు శుక్రవారం కావలి ప్రభుత్వ ఏరి యా వైద్యశాల నందు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ అవగాహన సదస్సును నాటిక రూపంలో ప్రదర్శించారు. ఇందులో భాగంగా నర్సింగ్ విద్యార్థులు తల్లిపాలు ఇవ్వడం వల్ల ప్రయోజనాలు, తల్లికి, బిడ్డకు పాలు సరిపడా లేకపోవడం వల్ల వాటి నివారణకు కారణాలను నాటిక రూపంలో ప్రదర్శించారు. ఈ నాటక ప్రదర్శన అక్కడి డాక్టర్లను, నర్సులను, ప్రజలను ఎంతగానో ఆకట్టుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా వైద్యశాల డాక్టర్లు, నర్సింగ్ సూపరింటెండెంట్, సీనియర్ స్టాఫ్ నర్సులు, శ్రీ సాయి స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాల అధ్యాపకులు, నర్సింగ్ విద్యార్థునులు పాల్గొన్నారు.

## పాఠ్య పుస్తకాల పఠనం ద్వారా ఉన్నత విద్యావకాశాలు



**కోవూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త :** మన రాష్ట్ర ఇంటర్ విద్య అకడమిక్ కరికులం అనేది దేశంలోనే అత్యుత్తమ వాటిలో ఒకటని, దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి విద్యార్థి పాఠ్య పుస్తకాల పఠనం ద్వారా ఉన్నత విద్యా వకాశాలు పొందే అవకాశం ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ఏ సికింధర్ అన్నారు. కోవూరులోని టీఎ న్‌సీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ప్రభుత్వం ద్వారా వచ్చిన పాఠ్య పుస్తకాలు, బ్యాగ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలో ఇటీవల వెలువడిన ఇంటర్‌లో కూడా అత్యుత్తమ మార్కులు సాధించి నియోజకవర్గంలో ఉన్న ఐదు ప్రభుత్వ కళాశాలల్లో ముందంజలో ఉన్నామన్నారు. కళాశాలలో మంచి ప్రావీణ్యం కలిగిన అధ్యాపకులు ఉన్నారని, అటువంటి వారి సేవలను విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల టీడీపీ అధ్యక్షుడు ఇంతా మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకుని తమ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా దానిని సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. కళాశాలలో విద్యాపరమైన వాటికి తమ సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. జేబీఆర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీహరి మాట్లాడుతూ తాము చదువుకునే రోజుల్లో ఇటువంటి సదుపాయాలు లేవని, ప్రస్తుతం ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు బ్యాగ్‌లతో పాటు నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు అందించడం అభినందనీయం అన్నారు. త్వరలో ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనం పథకం అందించేలా ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ మాట్లాడుతూ గతంలో ఇంటర్ విద్యార్థులకు బ్యాగ్‌లు, నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాల పంపిణీ లేదని, ప్రస్తుత ప్రభుత్వం అందించేలా చర్యలు తీసుకోవడం మంచి పరిణామం అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో డీఎల్‌డీఏ డైరెక్టర్ కాటంరెడ్డి దినేష్‌రెడ్డి, వార్డు సభ్యులు బెల్లంకొండ విజయ్‌కుమార్, పిచ్చిక మధుసూదన్‌రావు, గాదిరాజు అశోక్‌కుమార్ పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా వచ్చిన విద్యాపరమైన వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

## రైతుసేవా కేంద్రం పరిశీలన



**సైదాపురం, ఆగస్టు 2, ప్రభాతవార్త** మండల పరిధిలోని చాగణం గ్రామంలో ఉన్న రైతు సేవా కేంద్రాన్ని మండల వ్యవసాయశాఖాధికారిణి హైమావతి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు సేవా కేంద్రంలో ఉన్న కౌలు రైతు కార్డులు జాబితాను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ కౌలు రైతు కార్డు లు అందరూ తప్పనిసరిగా పొందాలని రైతులకు సూచించారు. కౌలు రైతుల కార్డులు పొందడం వలన ఇన్సురెన్స్, బ్యాంకు లోన్లు, వ్యవసాయ శాఖకు సంబంధించి ప్రభుత్వ పథకాలు అందుతాయని తెలిపారు. అలాగే ఉద్యానశాఖకు సంబంధించిన పథకాలు కూడా రైతులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ నాయకులు కందాటి దయాకర్‌రెడ్డి, హార్టికల్చర్ అసిస్టెంట్ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## వరిపంటను పరిశీలించిన శాస్త్రవేత్తల బృందం



**కోవూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త :** కృషీ విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ శివజ్యోతి ఆధ్వర్యంలో శాస్త్ర వేత్తల బృందం కోవూరు మండలంలోని వివిధ గ్రామాల్లో వరి పంటలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు శాస్త్రవేత్తలు మాట్లాడుతూ ప్రస్తుతం వరి చిరుపుట దశలో ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు వ్యవసాయ శాఖ సలహాలు, సూచనలు తప్పక పాటించాలన్నారు. పలు ప్రాంతాల్లో ఆకుముడత పురుగు వరి పంటకు సోకిందని, దీని నివారణకు ఎకరాకు 400 గ్రాముల కార్బొహైడ్రోక్లోరైడ్ పిచికారి చేయాలని సూచించారు. అదేవిధంగా ఆకుముడత రెక్కల పురుగులు గుడ్లు పెట్టకుండా నివారించ డానికి ఒక ఎకరాకు 200 మి.లీల వేపనూనెను పిచికారి చేయాలని సూచించారు. ఆకునల్లి నివారణకు గానూ ప్రొఫానోపాస్ 400 మి.లీ ద్రావణాన్ని ఒక ఎకరాకు పిచికారి చేయాలని సూచించారు. ముఖ్యంగా ప్రతి రైతు ఎరువుల యాజమాన్యాన్ని ఖచ్చితంగా పాటించాలని సూచించారు. అదేవిధంగా పొటాషియం ఎరువును తప్పక వాడాలని, తద్వారా తెగులును తట్టుకునే శక్తి పంటకు వస్తుందన్నారు. రైతులు తమ ఇష్టానుసారంగా ఎరువులు, క్రిమి సంహారక మందులు వాడకుండా వ్యవసాయ శాఖ ఇచ్చే సలహాలు, సూచ నలు తప్పక పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ డీపీడీ శివనారాయణ, శాస్త్రవేత్తలు డాక్టర్ సురేక దేవి, డాక్టర్ విజయకుమార్ నాయక్, డాక్టర్ నాగార్జున, సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత, మండల వ్యవసాయ అధికారిణి ఇందిరావతి, రైతులు ఉన్నారు.

## ఆస్పత్రిలో పింఛన్ పంపిణీ చేసిన మహిళా పోలీస్



**కోవూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త** : కోవూరు మండలం చెర్లోపాలెం గ్రామానికి చెందిన జి. సుగుణమ్మ కంటి ఆపరేషన్ చేసుకుని ఆస్పత్రిలో చికిత్స పొందుతు న్నారు. ఈ మేరకు చెర్లోపాలెం సచివాలయంకు సంబంధించి మహిళా పోలీస్ ఫరాదున్నిసా నెల్లూరులోని ఆస్పత్రికి వెళ్లి సుగుణమ్మకు పింఛన్ అందజేశారు.

## ఆయుర్వేద మందులపై అవగాహన పెంచుకోవాలి



**గుమ్మలదిబ్బ( కోవూరు,) ఆగస్టు 2 ప్రభాతవార్త :** ఆయుష్ శాఖ ఆదేశాల మేరకు కోవూరు మండలంలోని గిరిజన ప్రాంతాల్లో ఆయుర్వేద వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని, వాటిని ఆయా గ్రామాల్లో ఉన్న గిరిజనులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఆయుర్వేద వైద్యులు డాక్టర్ గంగాధర్ తెలిపారు. కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామంలోని గిరిజన కాలనీలో శుక్రవారం ఉచిత ఆయుర్వేద శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఆయుర్వేద వైద్యశాలలో దీర్ఘకాలిక రోగాలను నయం చేసే చికిత్సతో పాటు మందులు కూడా ఉన్నాయన్నారు. వీటిని ప్రజలు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలోని వృద్ధులకు ప్రస్తుత సీజన్‌లో వచ్చే రోగాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రామన్నపాలెం ఆయుర్వేద వైద్యులు డాక్టర్ హేమంత్, కాంపౌండర్లు శ్రీహరి, మల్లయ్య, తదితరులు ఉన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం పరిశీలించిన ఎంఈవో-2



**కోవూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త :** కోవూరు మండలం గుమ్మలదిబ్బలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మధ్యాహ్న భోజన పథకాన్ని రుచి చూసి ఇదే నాణ్యతా ప్రమాణాలతో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు అందజేయాలన్నారు. అదేవిధంగా భోజనం అందించే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా ఆమె ఏజెన్సీలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## తల్లిపాలలో బలవర్ధకమైన పోషకాలు ఉన్నాయి




**కోవూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త :** తల్లి పాలు బిడ్డకు మొదటి ఆహారమని, ఈ పాలల్లో బిడ్డ ఎదుగుదలకు కావాల్సి న అనేక పోషకాలు ఉన్నాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక తెలిపారు. కోవూరు సెక్టార్ పరిధిలోని గుమ్మలదిబ్బ పంచాయతీలో శుక్రవారం తల్లిపాల వారోత్స వాల సందర్భంగా గర్భవతులకు, బాలింతలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం గుమ్మలదిబ్బ పురవీధుల్లో ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముర్రుపాలల్లో వ్యాధి నిరోధక శక్తి అధికంగా ఉందని, మొదటి ఆరు నెలల వరకు ప్రతి తల్లి తమ బిడ్డలకు తప్పనిసరిగా తల్లిపాలు పట్టించాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పెంచలమ్మ, లలితమ్మ, రామమ్మ, సుభాషిణి, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## బి.యస్.ఎన్.ఎల్ కస్టమర్‌లు 4జీ సిమ్‌కి అఫ్‌గ్రేడ్ కావాలి

నెల్లూరు,ఆగష్టు2ప్రభాతవార్త 3జీ సిమ్ వాడుతున్న జిల్లాలోని బి.యస్.ఎన్.ఎల్ వినియోగదారులు వెంటనే 4జీ సిమ్‌కి అప్‌గ్రేడ్ కావాలనిజిల్లా టెలికాం ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ ఎస్.పుగళెంధి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బి.యస్.ఎన్.ఎల్‌దశల వారిగా పాన్ ఇండియా ఆధారంగా 4జి టెక్నాలజిని ప్రవేశపెట్టిందన్నారు. అయినప్పటికి జిల్లాలో చాలామందిబి.ఎస్.ఎన్.ఎల్ వినియోగదారులు మొబైల్ సేవలకు 2జి,3జి సిమ్‌లనే వినియోగిస్తున్నారన్నారు. 4జి సేవలు ప్రారంభించినప్పుడు ఈ వినియోగదారుల మొబైల్ సేవలకు అంతరాయం ఏర్పాడుతుందన్నారు. కావున్న 2జి,3జిసిమ్‌లు అప్‌గ్రేడ్ చేసుకోవాలన్నారు. అనంతరం వారి 2జి,3జి,4జి మొబైల్ సేవలు యధావిదిగా కోనసాగుతాయన్నారు.54040కి సిమ్ అనే సందేశాన్ని ఎస్.యం.ఎస్ చేయడం ద్వారా వినియోగదారులు వారిది ఏ సిమ్‌నో తెలుసుకోవచ్చాన్నారు. ప్రస్తుతం బి.ఎస్.యన్.ఎల్ కస్టమర్‌లకు 4జి సిమ్ ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు. ఈ ఉచిత సిమ్ సేవలు,బి.ఎస్.యన్.ఎల్ కస్టమర్ సెంటర్‌లతో పాటు,బి.ఎస్.ఎన్ కార్యాలయాలలో అందుబాటులో వున్నాయని వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోని 4జికి అప్ గ్రేడ్ కావాలని ఆయన కోరారు.

## చికిత్స పొందుతున్న ధనమ్మకు పింఛన్ పంపిణీ



**సైదాపురం, ఆగష్టు 2, ప్రభాతవార్త** మండల పరిధిలోని తోచం గ్రామానికి చెందిన పిరిశెట్టి ధన మ్మ నెల్లూరు నారాయణ ఆసుపత్రిలో కొన్ని రోజు లుగా చికిత్స పొందుతుంది. దీంతో శుక్రవారం టీడీపీ మండల తెలుగు యువత అధ్యక్షుడు పద్దాల కిరణ్‌కుమార్ యాదవ్, ఏఎన్ఎం భవాని, గ్రామ నాయకులు బట్టేపాటి వెంకటేశ్వర్లు నారాయణ ఆసుపత్రికి చేరుకుని ధనమ్మకు వృద్ధాప్య పింఛన్ అందజేశారు.

## తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి ఎంతో ముఖ్యం



**గోనుపల్లి(రాపూరు), ఆగష్టు2ప్రభాతవార్త** తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి ఎంతో ముఖ్య మని గోనుపల్లి సెక్టార్ ఐసిడిఎస్ సూప ర్‌వైజర్ జె.రాజ్యలక్ష్మీ తెలిపారు.తల్లిపాల వారోత్స వాలలో బాగంగా శుక్రవారం గోను పల్లి సచివాలయం పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోనిగర్భ వతులకు, బాలిం తలకు అంగన్‌వాడీ కేంద్రం లో తల్లిపాల అవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలను తాపించడం ద్వారా పిల్లలలో జ్ఞాపకశక్తి పెరు గుతుం దని తెలిపారు.బిడ్డకు 6 నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్ర మంలో అంగన్‌వాడీ కార్యకర్తలు,ఆరోగ్య కార్యక ర్తలు,ఆశాలు,గర్భవతులు,బాలింతలు,గ్రామ నాయకులు మల్లిఖార్జున రెడ్డి,ఈగా రాజా రెడ్డి,మహేష్,మాజీ ఏయంసీ ఛైర్మన్ కందే రమణయ్య తదితరులున్నారు

## రాపూరు సర్కిల్ ఇనస్పెక్టర్‌గా టి.విజయకృష్ణ భాద్యతల స్వీకరణ



**రాపూరు, ఆగష్టు2ప్రభాతవార్త** రాపూరు పోలీస్ సర్కిల్ ఇనస్పెక్టర్‌గా టి. విజయ కృష్ణ శుక్రవారం భాద్యతలు స్వీకరించారు. ఇక్కడ సిఐగాపనిచేస్తున్న మద్దిశెట్టి సుబ్రమణ్యం సాధారణ బదిలీలో బాగంగా సత్తెనేపల్లికి బదిలీ కావడంతో ఆయన స్ధానంలోఒంగోలు సి.సి.ఎస్‌లో సిఐగా పనిచేస్తున్న టి. విజయ కృష్ణను ఇక్కడకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పర్యవేక్షణకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

## బిడ్డకు తల్లిపాలే ఎంతో శ్రేష్టం



తాతిపల్లి(రాపూరు),ఆగష్టు2ప్రభాతవార్త పుట్టిన బిడ్డకు తల్లి ముర్రుపాలు ఎంతో శ్రేష్టమని వెపినాపి సెక్టార్ ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పి.సౌజన్య తెలిపారు.తల్లిపాల వారోత్స వాలలో బాగంగా సెక్టార్ పరిధిలోని తాతిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల గోప్పతనాని అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో వున్న తల్లులకు,గర్భవతులకు అవగాహన కల్పించారు.బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు ఇవ్వాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో ఇస్తున్న పౌష్టికాహారం,గుడ్లను గర్భవతులు,బాలింతలు తీసుకోవాలన్నారు.అనంతరం తల్లిపాల వారోత్స వాల ర్యాలీని గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు శకుంతల, రేణుక,శైల,గిరిజ ,మంజులా,సుప్రజా,పలువురు బాలింతలు,గర్భవతులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నాయకుల కృతజ్ఞత సభ



**ఉదయగిరి, ఆగష్టు 2, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉదయగిరిలోని ఏబీఎం కాంపౌండ్ లో ఉదయగిరి మండల ఎంఆర్పిఎస్ నాయకులు మాదిగ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలుపుతూ అత్యున్నత న్యాయస్థానం సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పుకు రాజకీయ నాయకుల మద్దతుకు కృతజ్ఞతగా సభను ఏర్పాటు చేశారు.ఈ సభలో పాల్గొన్న దళిత నాయకులు కాకి శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ప్రయత్నం ఎంతోమంది ప్రాణ త్యాగం కృషి పట్టుదల అన్నిటికీ మించి ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ నిస్వార్ధమైన నాయకత్వం నేడు మాదిగలకు అభించిన గౌరవం అని అన్నారు.ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉన్నప్పుడు రెండు పర్యాయాలు కమిషన్లు వేసి మాదిగల అభ్యున్నతికి కృషి చేశారని ఆయన అన్నారు.మాదిగ జాతి అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉన్న విధానానికి మాదిగ జాతి మొత్తం కృతజ్ఞతతో ఉందని భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన హామీ మేరకు రిజర్వేషన్లను సాధించిన దిశగా మందకృష్ణ మాదిగ పోరాటం ఎనలేనిదని కీర్తించారు.జనాభా ప్రాతిపదికన ప్రతి పేదవాడు అభివృద్ధి చెందాలన్నా ఉద్దేశంతో ఎమ్మార్పీఎస్ నాయకులు మందకృష్ణ మాదిగ చేసిన పోరాటం యావత్తు దేశానికే కాకుండా ప్రపంచాన్ని కూడా ఒక దారిని చూపించిందని అన్నారు.ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ ఎన్నికల్లో భాగంగా కచ్చితంగా న్యాయపోరాటంలో తమ వంతు సాయం చేస్తామని అన్నారని నేడు అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పుకు మాదిగ జాతి గర్విస్తుందని అన్నారు.30 సంవత్సరాల ప్రయత్నంలో ఎంతోమంది అన్నదమ్ములను పోగొట్టుకున్నామని కుటుంబాలను సౌతం పక్కన పెట్టి ఉద్యమంలో పాల్గొన్న ప్రతి మాదిగ జాతి బిడ్డకు ఈ విజయ అంకితం అని అన్నారు.రాబోయే రోజుల్లో రిజర్వేషన్ల మీద వచ్చిన విజయానికి గుర్తుగా ఉదయగిరిలో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు చేస్తామని తమ అభ్యున్నతికి కృషి చేసిన ప్రతి ఒక్కరిని సత్కరించుకుంటామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బకీరు జాషువా బెజవాడ గురవయ్య ఆశోక్ ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల పోరాటం



ఉదయగిరి,ఆగష్టు 2,ప్రభాతవార్త: మాదిగల చిరకాల స్వప్నం ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టులో ఏడుగురు సభ్యుల దర్మాసనం నిన్నటి రోజు ఇచ్చిన తీర్పు ద్వారా న్యాయం జరిగిందని హర్షం వ్యక్తం చేసిన ఎమ్మార్పీఎస్ అండ్ ఎమ్ఎస్‌పి దుత్తలూరు మండలం కమిటీ దుత్తలూరు సెంటర్లో బాణా సంచా పేల్చి మిఠాయిలు(లడ్డూలు)పంచారు.ఈ కార్యక్రమానికి నెల్లూరు జిల్లా సీనియర్ ఎమ్ఎస్‌పి జాతీయ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్ మాదిగ ముఖ్య అతిథిగా హజరై మాట్లాడుతూ గత 30 సంవత్సరాలు గౌరవ శ్రీ మందకృష్ణ మాది గారి నాయకత్వంలో మాదిగ వీరులంతా మిలిటెంట్ అలు పెరగని ఉద్యమాల పోరాట ఫలితమే ఈ రోజు సుప్రీం కోర్టు తీర్పు నిదర్శనం.ఎప్పటికైనా ధర్మమే గెలుస్తుందని నిరూపించిన మందకృష్ణ మాదిగ గారు 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ప్రాణ త్యాగాలు చేసి అర్హులైన మాదిగ బిడ్డలకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నాం.మాదిగల్లో ఉండబడేటువంటి 59 ఉపకలాలకు ఈ రోజు స్వాతంత్రం వచ్చిందని చెప్పుకోవచ్చు సుప్రీంకోర్టు ఏడుగురు జడ్జిలతో విధించిన ధర్మాసనంలో జస్టిస్ చంద్ర చూడ్ నేతృత్వంలో ఈ రోజు తీర్పు వెల్లడించడం చాలా సంతోషకరమైన విషయం 30 సంవత్సరాల సుదీర్ఘ ఎంఆర్పీఎస్ ఉద్యమంలో మాదిగ బిడ్డలందరిని ఒక తాటిపై నడిపించిన అభినవ అంబేద్కర్ మంద కృష్ణ మాదిగ గారికి ఏమిచ్చినా రుణం తీర్చుకోలేం ఒక రకంగా చెప్పాలంటే అణగారిని వర్గాలకు మందకృష్ణ మాదిగ గారు దేవుడు అదే విధంగా దేశ ప్రధాని అయినటువంటి నరేంద్రమోడీ గారు మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం మాకు ఎంతో సంతోషంగా ఉన్నాది అదే విధంగా ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు గతంలో ఎస్సీ వర్గీకరణ చేసి మాదిగలకు న్యాయం చేశారు ఇప్పుడు కూడా ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఉన్నారు ఎస్సీ వర్గీకరణకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు.మాదిగల పెద్దన్న ఈ దేశ ప్రధాని నరేంద్ర మోడీ కి మాదిగల పక్షపాతి,పెద్ద మాదిగ నేటి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మాదిగల ఆత్మబంధవులు మాజీ ఉప రాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు,కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి కు ధన్యవాదములు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగపట్ల సింహాద్రి మాదిగ ఎమ్మెస్పీ జిల్లా నాయకులు యద్దనపూడి రమణయ్య మాదిగ ఎంఎస్‌పి మండల అధ్యక్షులు బర్రె అర్జున్ మాదిగ ఎంఎస్పీ మండల నాయకులు గొల్లపల్లి లక్ష్మయ్య మాదిగ యనమలబాలాజీ కొసినపోగు రవి మాదిగ దాసు నవీను యమలహరి సుధాకర్ యనమల రమణయ్య ఏ.రవి ఇలారి రమేష్ సాంసన్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు అమృతం వంటివి



**బుచ్చి ఆగస్టు 2 ప్రభాతవార్త** తల్లిపాలు అమృతం వంటివని,ప్రతి తల్లి బిడ్డకు పాలు ఇవ్వాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఉమా సూచించారు .బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని ఇస్కపాళెం పంచాయితీ పరిధిలోని అంగన్‌వాడీ సెంటర్లలలో జరిగిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో పాల్గోన్న సందర్బంగా ఆమె అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్ పరిశీలించారు.ఈ సందర్బంగా తల్లులకు పలు సూచనలు చేశారు.ప్రతి తల్లి బిడ్డకు ముర్రుపాలు తాగించాలని అన్నారు.ముర్రుపాలలో వ్యాధి నిరోదక శక్తి వుంటుందని, తల్లిపాలు త్రాగి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని ఆమె వివరించారు. అలాగే తల్లి కూడా ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు.ప్రతి తల్లి పౌష్టికాహారం పూర్తి స్దాయిలో తీసుకొని బిడ్డలకు పాలు ఇవ్వాలని ఆమె సూచించారు.ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కె.రాజకుమారి, జె.జ్యోతి, సిహెచ్.హైమా, మౌనిక, చెంచమ్మ, వెంకటరమణమ్మ,వెంకట కృష్ణమ్మ, శైలజా, సుభాషిణి, శాంతమ్మ, అంగన్‌వాడీ టీచర్లు,తల్లులు పాల్గోన్నారు.

## 5వ సచివాలయం పరిధిలో తల్లిపాల వారోత్సవాలు



**బుచ్చి ఆగస్టు 2 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీలోని 5 వవార్డు సచివాయం పరిధిలోని అంగన్‌వాడీ స్కూల్ నందు తల్లిపాల వారోత్సవాలు కోలహలంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా 13 వవార్డు కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ వ్యవహారించారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సూచనల మేరకు ప్రతి అంగన్‌వాడీ సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలు కోలహలంగా నిర్వహిస్తున్నారని ఆమె తెలిపారు. ప్రతి తల్లి అంగన్‌వాడీ కార్యకర్తల సలహాలు ,సూచనలు తప్పకుండా తీసుకోవాలని ఆమె సూచించారు.అనంతరం సూపర్‌వైజర్ శకుంతల మాట్లాడుతు ప్రతి తల్లి తమ బిడ్డలకు ముర్రుపాలు తప్పక ఇవ్వాలని సూచించారు. తద్వారా బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని ఆమె తెలిపారు. బిడ్డలకు పాలు ఇవ్వడం ద్వారా తల్లులు కూడా ఆరోగ్యంగా వుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 13వవార్డు తెలుగుదేశం నాయకులు నెల్లూరు దయాకర్‌రెడ్డి, 16 వవార్డు నాయకులు దశరద్ కుమార్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శకుంతల,ఎఎన్ఎం సిహెచ్ విజయమ్మ, టీచర్లు ఫైరోజ్, సునీత,సుజాత, ఆశావర్కర్లు ప్రశాంతి ,పద్మ పాల్గోన్నారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం



**ఇందుకూరుపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త** క్రీడలతోనే మానసిక ఉల్లాసమని టీడీపీ యువనాయకుడు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి తెలిపారు. మండలంలోని కొత్తూరు ఎంకెఆర్ హైస్కూల్ క్రీడా మైదానంలో శుక్రవారం పముజుల శ్రీనివాసులు మహాలక్ష్మమ్మ స్మారక 11వ రాష్ట్ర బీచ్ కబడ్డీ పోటీలు శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోదూరు కమలాకర్‌రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన గాంచి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. రాబోయే రోజుల్లో జాతీయ స్థాయిలో కూడా కబడ్డీ పోటీలు నిర్వహిస్తామని క్రీడాకారులకు తెలిపారు. వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన క్రీడాకారులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కబడ్డీ పోటీల నిర్వాహకులు పముజుల రవి, దాసరి విజయ్‌లను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యలమంచిలి శ్రీకాంత్, జనసేన నాయకులు గుడి హరికుమార్‌రెడ్డి, బీజేపీ నాయకులు కైలాసం శ్రీనివాసులురెడ్డి, బొద్దుకూరు సుధాకర్, పీఎల్‌రావు, పవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య 148వ జయంతి



**కావలి రూరల్, ఆగస్టు 2 ప్రభాతవార్త** జాతీయ జెండా రూపశిల్పి స్వర్గీయ పింగళి వెంకయ్య 148వ జయంతి వేడుకలు కావలి పట్టణంలోని డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు హాస్పిటల్ నందు వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కావలి మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నా యుడు, వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవాధ్యక్షుడు షేక్ ఖాదర్‌బాషాలు మాట్లాడారు. అఖండ భారతావని సగర్వంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 15, జనవరి 26 రోజుల్లో భారతదేశమంతా ఎగురవేసుకునే మువ్వెన్నెల జాతీయ జెండా రూపశిల్పి ప్రపంచం గర్వించదగిన మన తెలుగు బిడ్డ పింగళి వెంకయ్య జయంతిని మన స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో జరుపుకోవడం సంతోషంగా వుందన్నారు. పింగళి వెంకయ్య 1876 సంవత్సరం ఆగస్టు 2వ తేదిన కృష్ణా జిల్లా మచిలీపట్నం వద్ద గల బట్లపెనమర్రు గ్రామంలో బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారన్నారు. అద్వితీయమైన మేధస్సుతో మన భారతదేశానికి అపరిమితమైన సేవలను అందించిన మహోన్నతమైన వ్యక్తి అని తెలిపారు. ప్రేమను పెంచు పది మందికి పంచు అనే నినాదంతో వుండేవారన్నారు. పింగళి జాతీయ జెండాలో ప్రతి భారతీయుడి ఆత్మాభిమానం కనపడుతుందన్నారు. 2016లో ఆకాశవాణి కేంద్రానికి పింగళి వెంకయ్య పేరు పెట్టాం న్నారు. బహుబాషా కోవిదుడు పింగళి వెంకయ్య 1963 సంవత్సరం జులై 4వ తేదిన దివంగుతులైనారన్నారు. వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఉదయగిరి మండలంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ విస్తృత పర్యటన



**ఉదయగిరి,ఆగస్టు 2,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉదయగిరిలో పలు ప్రాంతాలలో శాసనసభ సభ్యులు కాకర్ల సురేష్ విస్తృతంగా పర్యటించారు పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన ప్రజలతో మమేకమై వారి సమస్యలను సావధానంగా విని అక్కడికక్కడే అధికారులకు సమస్యను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమాలలో భాగంగా ముందుగా అప్ప సముద్రం గ్రామంలో పార్టీ నాయకులతో కలిసి గ్రామ అభివృద్ధి మీద చర్చించారు.అనంతరం గుడి నరవ గ్రామస్తులతో సమావేశమైన ఆయన పలు సమస్యలను పరిష్కరించే దిశగా కార్యచరణ పైపొందించారు.గండిపాలెం జలాశయం మీద ఏర్పాటు చేసిన వెంగళరావు నగర్ గండిపాలెం సంయుక్త సభలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ 217 జీవోను వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చి మత్స్యకారుల జీవన విధానాన్ని దెబ్బతీసందని పరిష్కార దిశగా ఒక్క సమస్యను కూడా పరిష్కరించలేక మత్స్యకారును నట్టే ముంచిందని ఆయన ఆరోపణలు చేశారు.ప్రతి సామాజిక వర్గానికి అండగా ఉంటానన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ వైసీపీ ప్రభుత్వం హయాంలో ఇచ్చిన 2017 జీవోను రద్దు చేసి మత్స్యకారుల పట్ల టిడిపి ప్రభుత్వం తమ నిబద్ధతను కాపాడుకుందని ఆయన అన్నారు.ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతున్నంత సేపు మత్స్యకారులు సంతోషంతో చప్పట్లతో తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.అనంతరం మత్స్యకారులందరూ కాకర్ల సురేష్ ను ఘనంగా సన్మానించారు.నియోజకవర్గంలో ఎన్నో పార్టీలు ఎంతో మంది ఎమ్మెల్యేలు వచ్చారు పోయారని కానీ వచ్చిన నెలలోపే తమ సమస్యను పరిష్కరించిన ఏకైక ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అని వారు అన్నారు.ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందడం ఖాయమని ఎన్నడూ లేని విధంగా రాబోయే రోజుల్లో ఉదయగిరి అభివృద్దిని ప్రజలు చూస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి చంచల్ బాబు యాదవ్ తుమ్మల కిరణ్ ఉదయగిరి టిడిపి మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న యాదవ్ మాజీ ఎంపీటీసీ జమ్మలమడుగు రమేష్ తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జన్మభూమి ఋణం తీర్చుకుందాం : రూరల్ ఎమ్మెల్యే



**నెల్లూరు రూరల్, ఆగస్టు 2, ప్రభాతవార్త** సొంత గ్రామాల నుండి విదేశాలకు వెళ్లి స్థిరపడిన ఎన్ఆర్ఐలు పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని 24వ డివిజన్, కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డులో సుమారు 50 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్లు, కల్వర్టు పనులకు శంకుస్థాపన చేసిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఆరవశాంతి, తెలుగుదేశం పార్టీ 24వ డివిజన్ ఇంచార్జీ ఆరవ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హైదరాబాద్ కూకటిపల్లి హౌసింగ్ బోర్డు తరువాత అతి పెద్ద కాలనీ కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు కాలనీ, ఈ కాలనీలో మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తామని తెలిపారు. నెల్లూరు జిల్లాలో పుట్టి దేశ విదేశాల్లో ఉన్న ఆర్థికంగా స్థిరపడిన ఎన్ఆర్ఐలు మీ ప్రాంతాల జన్మభూమి ఋణం తీర్చుకోండి. స్థానిక శాసన సభ్యుడిగా విజ్ఞప్తి చేసారు. ఈ ప్రాంతంలో శంకుస్థాపన చేసిన పనుల ప్రారంభోత్సవానికి పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఆహ్వానిస్తాం. ఈ డివిజన్‌ను ఎన్నికల ముందు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దత్తత తీసుకున్నారు. వారి ద్వారా ఈ డివిజన్‌కు మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కనపర్తి గంగాధర్, కుళ్లూరు రాఘవేంద్ర రావు, హృదయ్ కుమార్, వేల్పుల అజయ్, సలీం, ఆవుల వెంకటేశ్వర్లు, చెవిరెడ్డి అశోక్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రాజా, ఉయ్యాల జగన్, ఉడతా మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్ ఫ్యాక్టరీలకు నీటి కేటాయింపుపై సోమిరెడ్డి సమీక్ష



**వెంకటాచలం ఆగస్టు 2 ప్రభాతవార్త** సర్వేపల్లి రిజర్వాయర్ నుంచి కృష్ణ పట్నం పోర్టుతోపాటు పామాయిల్ ప్యాక్టరిలకు నీటి కేటాయింపుపై సర్వే పల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి శుక్రవారం నెల్లూరులోని ఆర్ అండ్ బీ అతిది గృమములో ఆర్ డబ్యూ,ఎస్, ఇరిగేషన్, ప్యాక్టరీల ప్రతి నిధులు,అధికారులతో చంద్రమో హన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. పరిశ్రమలకు అవసరమైన నీటిని తరలించేందుకు చేపట్టావలసిన పైపు లైను, నిర్మాణం, జలజీవన్ మిషన్ పురోగతి పై సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సమీక్ష నిర్వమించారు.అనంతరం సోమిరెడ్డి మాట్లడుతూ పరిశ్రమలకు కావలసిన నీటి కేటాయింపుపై అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.గత టిడిపి హయంలో ప్రారంబించిన పోదలకూరు చిట్టేపల్లి తిప్ప వద్ద ఉన్న మోగా వాటర్ ప్లాంటును పునరుద్దరించి తాగునీరుకు అందించేందుకు అదికారులు చర్యలు చేపట్టాల న్నారు. ఈకార్యక్రములో పోర్టు పిఆర్ఓ వేణుగోపాల్ ఇరిగేషన్ అదికారులు, ఆర్‌డబ్యూఎస్ అదికారులు పాల్గొన్నారు.

## మోగిన ఎస్ఎంసీ ఎన్నికల నగారా
### - ఆగస్టు 8న ఎన్నికలు



**కోవూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాల విద్యాక మిటీలకు సంబంధించిన ఎన్నికల నగారా మోగింది. ఈ మేరకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం ఈ ఎన్నికలకు సంబంధించిన జాబితాను ప్రచురించారు. ఈ ఎన్నికలకు సంబంధించి ఆగస్టు 8న ఎన్నికలు నిర్వహించాలని ఈ మేరకు జిల్లా విద్యాశాఖ నుంచి అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఆదేశాలు కూడా అందాయి. సెక్షన్‌లతో , మీడియంతో సంబంధం లేకుండా ఒక క్లాస్‌ను యూనిట్‌గా తీసుకుని ముందుగా ముగ్గురు సభ్యులను ఎన్నుకోవాల్సి ఉంది. వీరిలో కనీసం ఇద్దరు మహిళలు , ముగ్గురిలో ఒకరు ఎస్సీ, ఎస్టీ.. మరొకరు బీసీ, ఈబీసీ, మైనార్టీ అయి ఉండాలి. క్లాస్ నుంచి సభ్యుల ఎన్నికకు 50 శాతం ఓటర్ల హాజరును రిజిస్టర్‌లో చూపిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. అదేవిధంగా చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికకు కూడా 50 శాతం సభ్యుల హాజరు ఉండాలి. క్లాస్‌ల వారీగా ఎన్నికైన సభ్యులందరూ కలిసి ఎస్ఎంసీ చైర్మన్‌ను, వైస్ చైర్మన్‌ను ఎన్నుకుంటారు. వీరిలో ఒకరు తప్పనిసరిగా మహిళా ఎస్సీ, ఎస్టీ జాబితాలో వీరిద్దరిలో ఒకరు ఉండాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. ఈ ఎన్నికలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తారు. ఎన్నికల పరిశీలకులుగా తహసీల్దార్, ఎంపీడీవో, వీఆర్‌వో, వీఆర్ఏలు ఉంటారు. ఆగస్టు 8వ తేది మధ్యాహ్నం ఒంటి గంట లోపు క్లాస్ వారీ సభ్యుల ఎన్నికలు జరగాలి. మూడు గంటలలోపు ఎస్ఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరిపి , మూడు గంటలకు ఎస్ఎంసీ ప్రథమ సమావేశాన్ని నిర్వహించాలని ఆదేశాల్లో సూచించారు. తల్లిదండ్రుల సంరక్షణలో ఎవరో ఒకరికి మాత్రమే ఓటు హక్కు ఉంటుంది. అడ్మిషన్ రిజిస్టర్‌లో సంరక్షకుని పేరు ఉంటేనే ఆయన ఓటు వేసేలా చర్యలు తీసుకోవాలి. ఎస్ఎంసీ ప్రతి సభ్యుని పదవీకాలం రెండేళ్ల మాత్రమే ఉంటుందని, ఎన్నికలు పూర్తి అవగానే ఎస్ఎంసీ రిజిస్టర్‌లో సభ్యుని వివరాలు రాసి సంతకాలు చేయించుకుని ప్రొఫార్మాను ఎంఈవోకు పంపాలని ఆదేశాల్లో సూచించారు.

## క్రియాశీలక సభ్యత్వ నమోదుకు విశేష స్పందన



**నెల్లూరు,ఆగస్టు2 ప్రభాతవార్త-విద్య :** తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రక్రియకు విశేషస్పందన లభిసు ్తందని ఆపార్టీ జిల్లా కోర్ కమిటి సభ్యులు నూనెమలి ్లఖార్జున యాదవ్ పేర్కొన్నారు.శుక్రవారం నగరంలోని స్థానిక వీఆర్‌సి సెంటర్‌లో పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు పార్టీ నాయకులు, కార్యకర్తల బవిష్యత్ కోసం తాము నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదుకు భారీ స్పందన వస్తుందని, ఇందులో బాగంగా సభ్యత్వ నమోదు మిలియన్‌మార్కును చేరుకోవటం సంతోషంగా ఉందన్నారు. తమ పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్‌కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలో కూడా సభ్యత్వ నమోదును వేగవంతం చేశామన్నారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం, భవిష్యత్ తరాల అభ్యునతికోసం ఉప ముఖ్యమంత్రి పవనకళ్యాణ్ తీవ్ర కృషిచేస్తున్నారని, ఆయన పాలనను రాష్ట్ర ప్రజలు స్వాగతిస్తున్నారన్నారు. సభ్యత్వ నమోదును చేసుకోని వారు త్వరపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏటూరి రవికుమార్, నాగరత్నం, కృష్ణారెడ్డి, హసీనా,

## పారిశుద్ధ్య పర్యవేక్షణలో హెల్త్ ఆఫీసర్



**నెల్లూరు కార్పొరేషన్,ఆగష్టు 2,ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య రెడ్డి పారిశుద్ధ్య నిర్వహణ పర్యవేక్షణలో భాగంగా శుక్రవారం స్థానిక ధనలక్ష్మీపురం, నారాయణ మెడికల్ కాలేజ్ రోడ్డు,ఆకుతోట,అపోలో ఆసుపత్రి రోడ్డు ,ముత్తుకూరు రోడ్డు,ఆత్మకూరు బస్టాండ్,కూరగాయల మార్కెట్ ప్రాంతం,మద్రాస్ బస్టాండ్ తదితర ప్రాంతాలను పరిశీలించారు.వాహనాల ద్వారా తడి పొడి చెత్తను విడివిడిగా సేకరించాలని పారిశుద్ధ్య సిబ్బందికి సూచించారు.బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేస్తున్న వారిని గుర్తించి హెచ్చరించాలని ఆదేశించారు.అవసరమైన అన్ని ప్రాంతాల్లో బ్లీచింగ్,సున్నం చల్లాలని సిబ్బందిని ఆదేశించారు.

## జడ్పీలో పదోన్నతులు



**నెల్లూరు అర్బన్, ఆగష్టు 2, ప్రభాతవార్త** : జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్య పరిధిలో పనిచేస్తున్న పంచాయితీ రాజ్ ఉద్యోగులు ఇద్దరు సీనియర్ సహాయకులకు, ఒక విడిఓ జిఆర్ 1కి పరిపాలన అధికారులుగా పదోన్నతి కల్పించి ఉత్తర్వులు అందజేసారు. వారిలో కె. లక్ష్మీనరసింహం సీనియర్ సహాయకులు మండల ప్రజాపరిషత్ వెంకటగిరి నుండి మండల ప్రజాపరిషత్ చిట్టమూరు పరిపాలన అధికారిగా, ఎస్కే అబ్దుల్ రజాక్ సీనియర్ సహాయకులు జిల్లా నీటి యాజమాన్య సంస్థ ద్వారా డిడబ్ల్యూఎంఎ నఉండి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంకు పరిపాలన అధికారిగా వి. రామ్మోహన్ రావు, విడిఓ జిఆర్ 1 దామర మడుగు గ్రామ పంచాయితీ బుచ్చిరెడ్డిపాలెం నుండి మండల ప్రజా పరిషత్ కార్యాలయం చిల్లకూరుకు పరిపాలన అధికారిగా పదోన్నతి ఉత్తర్వులు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జడ్పి సిఈఓ బి. చిరంజీవి చేతులు మీదుగా ఉత్తర్వులు అందుకున్నారు. పదోన్నతి ఉత్తర్వులకు సహకరించిన జడ్పి చైర్ పర్సన్ ఆనం అరుణమ్మకి, జడ్పి సిఈవో కన్నమనాయుడుకి డిప్యూటీ సిఈవో భూపతి చిరంజీవికి ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు లక్కాకుల పెంచలయ్య, ప్రధాన కార్యదర్శి వి. దేవ ప్రసన్న కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎమ్మెల్యేను కలిసిన సొసైటీ సిబ్బంది



**వింజమూరు,ఆగస్ట్2,ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను వింజమూరు, కలిగిరి, కొండాపురం, సీతారామపురం మండలాల పిఏసిఎస్ సిబ్బంది శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సొసైటీ పరిధిలోని అర్హత కలిగిన ప్రతి రైతుకు రుణ సౌకర్యం కల్పించేలా సహకార సంఘాలు పనిచేయాలన్నారు. సహకార సంఘాల బలోపేతానికి సిబ్బంది నిరంతరం కృషి చేయాలని సూచించారు. పార్టీలకు అతీతంగా అర్హత కలిగిన రైతులందరికీ సొసైటీ సేవలందించాలన్నారు. ఈసందర్భంగా సొసైటీ సిఇఒ మేకల రమణయ్య సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన జనరిక్ మందుల షాపు గురించి వివరించారు.అనంతరం ఎమ్మెల్యేను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. కుదుములదిన్నెపాడు సిఇఒ షేక్ మస్తాన్, గరిమెనపెంట సిఇఒ పసుపులేటి వెంకటేశ్వర్లు, మారంరెడ్డిపల్లి సిఇఒ ఎస్.శ్రీనివాసరావ్, సిబ్బంది ముక్కామల శ్రీనివా సులురెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## బుజ్జమ్మపై అత్యాచారం చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి



**బుచ్చి ఆగష్టు 2 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం రాఘవరెడ్డి నగర్ కాలనీలో బుజ్జమ్మపై అత్యా చారం చేసిన వ్యక్తిన కఠినంగా శిక్షించాలని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎం.వి శేషయ్య డిమాండ్ చేశారు.బుజ్జమ్మను పరామర్శించిన సందర్బంగా ఆయన మాట్లాడుతు కోవూరు శాస నసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సూచనల మేరకు బుజ్జమ్మకు పార్టీ పూర్తి స్దాయిలో అండగా ఉంటుందని ఆయన తెలిపారు. బాధితురాలకి తెలుగుదేశం పార్టీ పూర్తి స్దాయిలో అండగా ఉంటుందని అన్నారు. అలాగే బుజ్జిమ్మపై దాడిచేసి అత్యాచారం చేసిన కళ్యాణ్ అనే వ్యక్తిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ దుర్మార్గపు చర్యకు పాలుపడిన వ్యక్తిని అరెస్టు చేయడం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో టిడిపినాయకులు మహేష్‌నాయుడు, చిలకాబాలకుమార్,కిషోర్ తదితరులున్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలంటూ మంత్రి నారాయణకు వినతి



**నెల్లూరు,ఆగస్టు2 ప్రభాతవార్త -విద్య** జిల్లాలోని జర్నలిస్టుల సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలని కోరుతూ జిల్లా ఏపియూడబ్ల్యూజే నాయకలు శుక్రవారం నగరంలోని స్దానిక మంత్రి నారాయణ కార్యాలయం లో ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్ష,ప్రదాన కార ్యదరు ్శలు వల్లూరు వెంకటేశ్వర్లు,మస్దాన్‌రెడ్డిలు మాట్లాడుతు గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో అందరు జర్నలిస్టులు అందరికి ఇళ్ల స్దలాల మంజూరు అంశంపై స్పష్టమైన హామీ ఇవ్వటం జరిగిందని, వెంటనే ఆహామీని అమలు చేయ్యాలన్నారు. అలాగే అక్రిడేషన్స్ మంజూరులో నియమాలను సులభతరం చేయ్యాలన్నారు. గత 20 సంవత్సరాలుగా తమ శాఖ ఆద్వర్యంలో నడుస్తున్న ప్రెస్‌క్లబ్‌ను పునఃనిర్మించాలని కోరారు. నూతనంగా ఏర్పాటుచేసిన అసోసియేషన్లకు ,తమకు ఎటువంటి సబందం లేదని, తమ ప్రెస్‌క్లబ్ మహబూబ్‌ఖాన్ పార్కులో నిర్వహిస్తున్నామన్నారు. వీటిపై త్వరిత గతిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కోశాదికారి హనోక్, సహాయకార్యదర్శి నరేంద్ర, వెంకటేశ్వర్లు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంతా మా ఇష్టం.. ఎప్పుడైనా వస్తాం, ఎప్పుడైనా వెళ్తాం

### సమయపాలన పాటించని సచివాలయ ఉద్యోగులు





**సైదాపురం, ఆగస్టు 2, ప్రభాతవార్త** సైదాపురం మండలంలోని గ్రామ సచివాలయాల్లో విధులు నిర్వహించే పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించకుండా అంతా మా ఇష్టం .. మేము ఎప్పుడైనా వస్తాం, ఎప్పుడైనా వెళ్తాం, మమ్మల్ని అడిగే వారు లేరు అనే విధంగా నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తూ సమయపాలన పాటించకుండా కొంత మంది వ్యవహరిస్తున్నారు. దీంతో ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే విధంగా వ్యవహరిస్తూ ప్రజలకు అందుబాటులో సరిగా లేకపోవడంతో ప్రజలు గ్రామ సచివాలయాల నుంచి నిరాశతో వెనుతిరగాల్సిన పరిస్థితి నెలకొంటున్నాయి. ఉదయం 11గంటలు కావస్తున్నా కొన్ని సచివాలయాలు తలుపులు కూడా తెరుచుకోని పరిస్థితి సైదాపురం మండలంలో చోటు చేసుకుంటుంది. కొంత మంది సచివాలయ సిబ్బంది తెలివిగా ఉదయం 10.30గంటలకు వచ్చి హాజరు నమోదు చేసుకుని కనపడకుండా వెళ్లే పరిస్థితి కూడా నెలకొంది. మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ సరిగా లేకపోవడంతో వీళ్ళని ఎవరు పట్టించుకోకపోవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శులు కొంత మంది గ్రామ సచివాలయాల వైపు కన్నెత్తి చూడకపోవడంతో క్రింది స్థాయి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మండల పరిధిలోని గులించర్ల గ్రామంలో ఉన్న సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి కొంత మంది సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించకుండా వారికి నచ్చినట్లు వ్యవహరిస్తూ ఉదయం 11గంటలు సమయం అయినా సచివాలయానికి రాని పరిస్థితి శుక్రవారం నెలకొంది. ఈ సచివాలయం పరిధిలో తోచాం, కృష్ణారెడ్డిపల్లి, మునగపాడు పంచాయతీ గ్రామాలు ఉన్నాయి. ఇద్దరు పంచాయతీ కార్యదర్శులు, 7మంది సచివాలయ ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. అయితే ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన వీరు సరిగ్గా విధులకు హాజరు కాకుండా వారికి నచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. శుక్రవారం వెల్ఫేర్ అసిస్టెంట్ తప్ప సచివాలయంలో ఎవరు అందుబాటులో లేని పరిస్థితి నెలకొంది. కొంత మంది అయితే ఉదయాన్నే బయోమెట్రిక్ వేసి ప్రజలకు అందుబాటులో లేకుండా వెళ్లిపోయారని తెలుస్తోంది. ముఖ్యంగా మండల అధికారుల పర్యవేక్షణ సరిగ్గా లేకపోవడంతో అంతా మా ఇష్టం.. మమ్మల్ని అడిగే వారు లేరంటూ వారికి నచ్చినప్పుడు రావడం వెళ్ళడం జరుగుతుంది. దీంతో వివిధ సమస్యలపై సచివాలయాలకు వచ్చే ప్రజలు నిరాశతో వెనుతిరగాల్సిన పరిస్థితి నెలకొంది. గులించర్ల సచివాలయం ఎటు చూసిన అపరిశుభ్రంగా ఉంటూ లోపల కుక్కలు తిరుగుతున్నా కనీసం పట్టించుకునే పరిస్థితి కూడా లేకపోలేదు. మండలంలో 19సచివాలయాల్లో ప్రజలకు అందుబాటులో లేకుండా సరిగ్గా విధులకు హాజరు కాకుండా వ్యవహరిస్తున్న పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ప్రజలు కోరుతున్నారు.

## సుప్రీం కోర్టు తీర్పు అభినందనీయం




**సీతారామపురం ఆగష్టు 2 ప్రభాతవార్త** ఎంఆర్‌పిఎఫ్ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరట పలితంగా నేడు సుప్రీం కోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వడంఒ హర్షనీయమని ఎంపిఆర్‌పిఎస్‌నాయకులు మరియు ఎస్‌సి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు ,దళితనాయకులు మాట్లాడుతు ఈ తీర్పు ఎవ్వరి గెలుపు ,ఎవ్వరి ఓటమి కాదని సమాజంలో మానవత్వాన్ని సామాజిక న్యాయం అమలు పరచబడుతుందని వర్గీకరణ ఉద్యమం కోసం సమాజంలో అన్ని సామాజిక వర్గాలు సహకారం అందించాయి.ఈ సందర్భంగా సీతారామపురం ఎంఆర్‌పిఎస్ ఆద్వర్యంలో మండలంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్,బాబు జగ్జీవన్‌రామ్ మరియు మందకృష్ణ మాదిగాల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.అనంతరం కేకు కట్ చేసి సంబరాలు నిర్వహించారు.పార్టీలకు అతీతంగా మాదిగలు ఐక్యంగా అభివృద్ధివైపు ముందుకు సాగాలని వర్గీకరణకు అనుకూలంగా సహకరించిన ప్రధానమంత్రి నరేంద్రమోడీ,కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి ,ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రంలో అన్నినోటిపికేషన్‌లలో వర్గీకరణ వుండాలని ప్రభుత్వాన్ని కోరారు. మాదిగ జాతిక ఆగష్టు 1 వ తేది ఆర్థిక ఆత్మగౌరవ స్వాతంత్ర దినమని వారు తెలిపారు.ఈకార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్‌నాయకులు ,దళితనాయకులు పాల్గొన్నారు.

## ప్రసాద్ హాస్పిటల్‌లో చర్మవ్యాధి నిపుణుల సేవలు

**ఉలవపాడు, ఆగష్టు 2, ప్రభాతవార్త** ఉలవపాడు ప్రసాద్ హాస్పిటల్ నందు ప్రముఖ చర్మవాధి నిపుణులు ఎస్.మధులిక సేవలు ప్రతి నెల 1వ, 3వ మంగళవారం ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు అందుబాటులో ఉంటారని డాక్టర్ ప్రసాద్ తెలిపారు. ఆమె మొటిమలు, దద్దుర్లు, ఎలర్జీ, పేనుకొరుకుడు, స్పర్శలేని తెల్లమచ్చలకు, రాగి వర్ణపు(కుష్టువ్యాధి), డ్రగ్ రియాక్షన్స్, సోరియాసిస్‌కు, బొల్లి మచ్చలకు, పులిపిర్లు, పుట్టుమచ్చలు, స్త్రీలలో సుఖవ్యాధులు, స్త్రీ పురుషులలో లైంగిక సమస్యలు మొదలైన వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని డాక్టర్ ప్రసాద్ తెలిపారు. కావున ఈ అవకాశాన్ని మండలంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు.

## ఎస్సీవర్గీకరణ పట్ల హర్షం



**ఉలవపాడు, ఆగష్టు 2, ప్రభాతవార్త** భారతదేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ చేసుకునే అధికారం రాష్ట్రాలకు ఉందని తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఉలవపాడు మండలం కరేడు ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ సంఘ ఆష్ట నాయకులు మిరియం శ్రీను, మహజన్ సోషలిస్టు పార్టీ కందుకూరు నియోజకవర్గం ఇన్‌ఛార్జీ రావినూతల ముత్తు మాదిగ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఎస్సీలను ఏబీసీడీలుగా వర్గీకరించాలని గత 30 సంవత్సరాలుగా మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో అలుపెరగని పోరాటం చేస్తున్నారు. మాదిగ మరియు మాదిగ ఉప కులాల చిరకాల స్వప్నమైన ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు భారతదేశ చట్టాలపై న్యాయవ్యవస్థపై బడుగు, బలహీన వర్గాలకు మరింత నమ్మకం, గౌరవాన్ని పెంచాయని ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి సహకరించిన వివిధ సామాజిక వర్గాల పెద్దలకు మంద కృష్ణ మాదిగ తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ మండల అధ్యక్షులు కరేటి గోపాల్ మాదిగ, ఆలూరి కోటేశ్వరరావు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు పున్నేపల్లి శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు కరేటి ఏలియా మాదిగ, గడ్డం నవీన్ మాదిగ, కరేటి కోటేశ్వరరావు మాదిగ, గద్దె ప్రసాద్, జాలయ్య, బాలు, శివరాం, శంకర్, కిరణ్, మధు, నరసింహ, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలో పోలేరమ్మ అమ్మవారు





**ఉలవపాడు, ఆగష్టు 2, ప్రభాతవార్త** ఉలవపాడులో వేంచేసియున్న శ్రీ పోలేరమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి విశేష అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు, అలంకరణలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకోవడానికి తెల్లవారుజామున అమ్మవారికి చద్ది సమర్పించారు. అనంతరం సాయంత్రం ఊరు గ్రామ దేవతలైన మాలక్ష్మమ్మ అమ్మవారికి, జాలమ్మ తల్లికి, పోలేరమ్మకు వడపప్పు, పానకాలతో మేళతాళాలతో ఊరేగింపుగా వచ్చి మహిళా భక్తులు గ్రామ దేవతలను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉలవపాడు ఎంఈఓగా శివనాగేశ్వరరావు బాధ్యతలు స్వీకరణ




**ఉలవపాడు, ఆగష్టు 2, ప్రభాతవార్త** ఉలవపాడు మండల విద్యాశాఖాధికారిగా కే.శివనాగేశ్వరావును నియమిస్తూ రీజనల్ జాయింట్ డైరక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్ గుంటూరు వారు ఉత్తర్వులు జారీ చేశారు. ఉలవపాడు గవర్నమెంట్ హైస్కూల్ నందు ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న కే.శివనాగేశ్వరరావుకు ఉలవపాడు మండల విద్యాశాఖాధికారిగా అదనపు బాధ్యతలను అప్పగించారు. శుక్రవారం నాడు స్థానిక ఉలవపాడు మండల విద్యాశాఖాధికారి కార్యాలయం నందు మండల విద్యాశాఖ అధికారిగా కే.శివనాగేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయం సిబ్బంది శివనాగేశ్వరరావును ఘనంగా సన్మానించారు.

## మెట్ట రైతులు పప్పుదాన్యాల సాగు చేపట్టాలి

**పొదలకూరు, ఆగష్టు 2, ప్రభాతవార్త** పొదలకూరు మండలంలోని మెట్ట రైతులు, వర్షాధార పంటలుగా మినుమ, పెసర, కంది, అలసంద, శనగ వంటి పప్పుధాన్యాల సాగు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి ఎ. వాసు తెలిపారు. అలాగే మెట్ట పొలాల్లో చిరుధాన్యాలైన జొన్న, సజ్జ, నూనె గింజ పంటలైన కుసుమ, ఆముదం, ఆవాలు, దనియాలు వంటి తక్కువ పెట్టుబడి, తక్కువ సొమ్ముతో వర్షాధారంగా సాగు చేయవచ్చని తెలిపారు. ఈ పంటల సాగు కొరకు ఆగష్టు, సెప్టెంబరు నెలల్లో కురిసే వర్షాలకు 2 మడకల నాగలి లేక 5 మడకల గొర్రుతో ఒకసారి, తరువాత 9 చెక్కల కట్టివేటరుతో 2 సార్లు దుక్కి దొన్నే నేలను సిద్ధం చేసుకొని, సెప్టెంబరు 15 నుండి అక్టోబరు 30 వరకు కురిసే వర్షాలకు పైన తెలిపిన పంటల్లో ఏదో ఒక పంటను రైతులు ఎంచుకొని సాగు చేస్తే వర్షాధారంగా పై పంటలు పలసాయం పొందవచ్చని తెలిపారు. ఈ పంటల్లోని కొన్ని పంటలను ప్రధాన పంటగా లేదా ఎంచుకొన్న ఒక పంటలో మరొక పంటను అంతర పంటగా వేసుకుని వర్షాధారంగా కొన్ని రోజుల వ్యవధిలో 2 పంటల దిగుబడిని పొందవచ్చని తెలిపారు. పై పంటల్లో వ్యవసాయ శాఖ ద్వారా పెసర, మినుము, శనగ, కంది వంటి విత్తనాలను సబ్సీడీ పై సరఫరా చేయు అవకాశం ఉన్నట్లు తెలిపారు. సాంకేతిక సలహాలు, సమాచారం కొరకు మండల వ్యవసాయాధికారిని సంప్రదించాలని తెలిపారు.

## అధికారులు, నాయకులు సమన్వయంతో ముందుకెళ్లాలి

### - రాష్ట్రాభివృద్ధిలో నాయకుల పాత్ర కీలకం

### - నెల్లూరు పార్లమెంట్ స్థాయి నేతలకు మంత్రులు సూచన



**గుడ్లూరు, ఆగష్టు 2, ప్రభాతవార్త :** రాష్ట్ర అధికారులు, అధికార పార్టీ నాయకులు సమన్వయంతో ముందుకెళ్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని టీడీపీ నేతలకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి సూచించారు. రామాయపట్నం పనుల పరిశీలనకు వెళ్లిన మంత్రులను కలిసేందుకు నెల్లూరు పార్లమెంట్ పరిధిలోని టీడీపీ నేతలు వచ్చారు. నెల్లూరు పార్లమెంటరీ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన మంత్రులు టీడీపీ నేతలతో భేటీ అయ్యారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై వారితో చర్చించారు. అధికారులకు, నాయకులు సాధ్యమైనంత వరకు సహాయ సహకారాలు అందించాలని మంత్రులు కోరారు. సైకో పాలనలో ఐదేళ్ల పాటు రాష్ట్రం నిర్లక్ష్యానికి గురైందని, అభివృద్ధి పూర్తిగా పడకేసిందని తెలిపారు. గాడి తప్పిన రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలోకి తెచ్చుకోవాలంటే పార్టీ నాయకులు పటిష్టంగా నిలబడాలని, అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ఎక్కడైనా అవకతవకలు జరిగితే తమ దృష్టికి తెస్తే, వాటిని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు కృషి చేస్తామని మంత్రులు టీడీపీ నేతలకు సూచించారు. రానున్న ఐదేళ్లలో రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలబెట్టాలని చూస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా ప్రతి నాయకుడు పని చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కావ్య కృష్ణారెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, టీడీపీ జాతీయ కార్యదర్శి బీద రవిచంద్ర, స్థానిక టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పర్యావరణానికి చెట్లు అవసరం



**ఆత్మకూరు,ఆగస్ట్2,ప్రభాతవార్త :** ప్రకృతిలో పర్యావరణ పరిరక్షణకు చెట్లు నాటడం అవసరరం ఎంతైనా ఉందని నెల్లూరు ఆర్టీసి రీజనల్ మేనేజర్ ఎం.విజయారత్నం పేర్కొన్నారు. ఆత్మకూరు ఆర్టీసి డిపోను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఆర్టీసి ఆవరణలో మామిడిచెట్లు నాటారు. ఈసందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వాతావరణంలో కాలుష్యం ఎక్కువ కావడం వలన వాతావరణ సమతుల్యం లోపించి తీవ్ర ఇబ్బందులు వస్తున్నాయన్నారు. అందువలన ప్రతి ఒక్కరూ బాధ్యతగా చెట్లు నాటే కార్యక్రమంలో భాగస్వామ్యం వహించి కాలుష్యరహిత సమాజానికి పాటు పడాలని ఆయన పిలుపునిచ్చారు. ఆత్మకూరు ఆర్టీసి డిపోలోని గ్యారేజీ, డిపో పరిసరాలను క్షుణ్ణంగా ఆయన పరిశీలించారు. డిపోలో ఆక్యుపెన్సీని పెంచడానికి డిపోను లాభాల బాట నిలపడానికి సిబ్బంది పాటుపడాలని విజయారత్నం కోరారు. ఆత్మకూరు డిపో పరిధిలో బస్సుల నిర్వహణ, ఇతరత్రా డిపో కార్యకలాపాలకు సంబంధించి డిపో మేనేజర్ పనితీరు, సిబ్బంది తోడ్పాటు చక్కగా ఉందని ఆయన కితాబునిచ్చారు. ఆత్మకూరు నుంచి రాజధాని నగరమైన విజయవాడకు ప్రత్యేక సర్వీసు కావాలని పలువురు కోరగా సాధ్యాసాధ్యాలు పరిశీలించి బస్సు సౌకర్య కల్పనకు కృషి చేస్తామన్నారు. ఆర్ఎం వెంట ఆర్టీసి డిపో మేనేజర్ షేక్ కరిముస్సీసా, ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ , సెక్యూరిటీ హెడ్ నాగేశ్వరరావ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సొత్తు దోపిడిలో రాష్ట్రంలో రెండవ ర్యాంకు కాకాణిదే

### తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు



**పొదలకూరు, ఆగష్టు 2, ప్రభాతవార్త :** ప్రజా సొత్తు దోపిడిలో రాష్ట్రంలో ఒకటవ ర్యాంకు జగన్మోహన్ రెడ్డి అయితే రెండువ ర్యాంకు నెల్లూరు జిల్లాకు చెందిన కాకాణి గోవర్ధన్ రెడ్డిది అని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకాణి గోవర్ధన్ రెడ్డి పనీ పాట లేకుండా కరోనా ప్యాలెస్‌లో కూర్చుని నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నాడని, ప్రజల కోసం పనిచేసే వారిపై బురదజల్లడమే అజెండాగా పెట్టుకుని కుట్రలకు పాల్పడుతున్నాడన్నారు. జనం సొత్తు దోచుకోవడంలో కాకాణికి పోటి, సాటి ఎవరు రాలేరు. సర్వేపల్లి నియోజకవర్గంలో మొన్నటి వరకు ఏం జరిగిందో, ఇప్పుడు ఏం జరుగుతుందో ప్రజలందరూ చూస్తున్నారన్నారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా ఇసుక, క్వార్ట్జ్, గ్రావెల్‌లో వేల కోట్లు అడ్డంగా దోచేసిన కాకాణి ఈ రోజు శ్రీ రంగ నీతులు చెబుతున్నారు. మొన్నటివరకు పంచభూతాలను దోచేస్తూ గడిపి ఇప్పుడు అధికారులను విమర్శించడం చూసి ప్రజలు నవ్వకుంటున్నారు. మొగళ్లూరు ప్రభుత్వ భూముల్లో అక్రమంగా క్వార్ట్జ్ కొల్లగొట్టి కోట్లు దోచేసిన విషయాన్ని ప్రజలు ప్రత్యక్షంగా చూశారు. వందాపురం మైన్స్‌లో ఏం జరిగిందో జిల్లా ప్రజలే కాదు.. రాష్ట్ర ప్రజలందరూ గమనించారన్నారు. ఇంటి చుట్టూ గ్రావెల్ గుట్టలుగా తొలి వ్యాపారం చేసుకున్న సంగతి కాకాణి మరిచిపోయినట్లు నటించినా ప్రజలు మరించిపోరు. అప్పుడు అంతా ఈ అధికారులు ఎక్కుడున్నారో ఈ గోవర్ధన్ రెడ్డికి తెలియదా అని అన్నారు. ఎవరో సొంత అవసరాల కోసం రెండు ట్రాక్టర్లలో ఇసుక తీసుకెళ్లడాన్ని రాద్ధాంతం చేయడం ఆయనకే చెల్లించింది. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడుకు ఇసుకను అడ్డగోలుగా ఎగుమతి చేసిన గోవర్ధన్ రెడ్డి రెండు ట్రాక్టర్లను చూపి హడావుడి చేయడం విడ్డూరంగా ఉంది. సర్వేపల్లి నియోజకవర్గంలోని పంచభూతాలను అడ్డంగా దోచేసి కరోనా ప్యాలెస్ కట్టుకున్నాడు. తరతరాలకు సరిపోయేలా దోపిడీ చేసి ఆర్జించిన చరిత్ర గోవర్ధన్ రెడ్డి మా నాయకుడి గురించి మాట్లాడటం హాస్యాస్పందం అన్నారు. నిరంతరం ప్రజలు కోసం పనిచేయడమే అజెండగా పెట్టుకున్నారు. ఎవరు అవినీతిపరులో, ఎవరు తమ కోసం తపిస్తున్నారో ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని గోవర్ధన్ రెడ్డి గుర్తుంచుకోవాలన్నారు. నిద్రలేస్తే నిందలేయడం, కుట్రలు చేయడం మాని నీకు చేతకాలేకపోయిన పొదలకూరు మండల అభివృద్ధి గురించి సలహాలైన ఇవ్వు అని అన్నారు.

## తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యం



**విడవలూరు,ఆగష్టు 2 ,ప్రభాతవార్త:** మండల ఊటు కూరు పంచాయతీ పల్లెపాలెం లోని జాతీయ తల్లి పాలు వారోత్సవాల సందర్భంగా సూపర్వైజర్ రమణి శుక్రవారం తల్లులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు ఎంతో ఆరోగ్యమని తల్లులు క్రమం తప్పకుండా అంగన్వాడి సిబ్బంది చెప్పినట్లుగా ఆహారం మందులు తీసుకుంటే బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు పోలమ్మ,వల్లూరమ్మ సుబ్బమ్మ,దిల్షాద్ బేగం,సాహిత్య,సేనమ్మ,విజయ లలిత,కృష్ణకుమారి,ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరుపేటలో తల్లిపాల వారోత్సవాలు

**అల్లూరు, ఆగష్టు 2 ప్రభాతవార్త** తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని ఆగష్టు 1 నుండి 7వ తేది వరకు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో భాగంగా అల్లూరుపేట అల్లిమడుగు కాలనీ అంగన్‌వాడీ సెంటర్‌లో తల్లులకు, బాలింతలు, గర్భవతులకు తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష అని, పుట్టిన ప్రతిబిడ్డకు తల్లిపాలు తాగించడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, ఆరు నెలల పాటు బిడ్డకు తల్లిపాలు అందించాలని తెలిపారు. కావలి ప్రాజెక్టు సిడిపివో సౌజన్య ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని సూపర్‌వైజర్ రాజేశ్వరి తెలిపారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సిబ్బంది రాజ్యలక్ష్మి, మహిళా పోలీస్ శైలజ, అంగన్వాడీ కార్యకర్తలు లలిత, ప్రసూన తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేసిన ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు




**పొదలకూరు, ఆగష్టు 2, ప్రభాతవార్త :** పొదలకూరులోని సంగం సెంటర్‌లో ఎంఎస్‌పి నాయకులు వంగపాటి సుబ్రమణ్యం మాదిగ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు సూరిపాక ఉదయ్ కృష్ణ మాదిగ హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలు నుండి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మందకృష్ణ మాదిగ సుప్రీం కోర్టు తీర్పు రాష్ట్ర ప్రభుత్వాలు చేయవచ్చు నిదర్శనం. ఎప్పటికైనా ధర్మమే గెలుస్తుందని నిరూపించిన మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ప్రాణ త్యాగాలు చేసి అమరులైన మాదిగ బిడ్డలకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నామన్నారు. మాదిగల్లో ఉండబడేటువంటి 59 ఉపకులాలకు స్వాతంత్రం వచ్చిందని చెప్పుకోవచ్చు సుప్రీం కోర్టు ఏడుగురు జడ్జిలతో విధించిన ధర్మాసనంలో జస్టిస్ చంద్రచూర్ నేతృత్వంలో తీర్పు వెల్లడించడం చాలా సంతోషకరమైన విషయం 30 సంవత్సరాల సుదీర్ఘ ఎంఆర్పిఎస్ ఉద్యమంలో మాదిగ బిడ్డలందరిని ఒక తాటిపై నడిపించిన అభినవ అంబేద్కర్ మందకృష్ణ మాదిగకు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేం ఒక రకంగా చెప్పాలంటే అణగారిన వర్గాలకు మందకృష్ణ మాదిగ దేవుడు అదే విధంగా దేశ ప్రధాని అయినటువంటి నరేంద్ర మోడి, మాదిగలకు మాట ఇచ్చి ఆ మాట నిలబెట్టుకోవడం మాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ సర్వేపల్లి సీనయర్ నాయకులు తిడుదుల శ్రీనివాస్ మాదిగ, ఎంఎస్‌పి మాజీ నాయకులు అలుపూరు పాపయ్య మాదిగ, ఎంఎస్ఎఫ్ నాయకులు చిడతల గోపి మాదిగ, గురుపత్తి శివాజీ మాదిగ, శివ కృష్ణ మాదిగ, సూరిపాక వెంకటేశ్వర్లు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## బిడ్డ ఎదుగుదలకు తల్లిపాలే రక్ష



**అనుమసముద్రంపేట,ఆగస్ట్2,ప్రభాతవార్త :** ఏఎస్‌పేటలోని స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో గర్భిణీ స్త్రీల ఆహారం, బిడ్డలకు తల్లిపాల ఆవశ్యకతను తెలిపారు. పిల్లలకు తల్లిపాలు ఇవ్వకుంటే భవిష్యత్తులో పలురకాల ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని స్థానిక పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ మంజులమ్మ తెలిపారు. నవజాత శిశువులకు తల్లిపాలు అమృతతుల్యమైనవని, ప్రకృతి ప్రసాదించిన అత్యుత్తమ పౌష్టికాహారం తల్లిపాలేనని, సంపూర్ణ ఆరోగ్యంగా పుట్టిన పిల్లలు ఉండాలంటే తల్లిపాలు తప్పనిసరి అన్నారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు విజయలక్ష్మి, కస్తూరి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎఎన్ఎంలు, ఆశవర్కర్లు, ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## ఊచగుంటపాళెం అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు



**దగదర్తి, ఆగస్టు 2 ప్రభాతవార్త :** కావలి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఊచగుంటపాళెం అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు జరిగాయి.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సౌజన్య మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంట లోపే ముర్రు పాలు తాగిస్తే అమృతం లాగా పనిచేస్తుందన్నారు. జ్ఞాపకశక్తి కూడా పెరుగుతుందన్నారు. ఆరు నెలలు తప్పనిసరిగా బిడ్డకు తల్లి పాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వరకుమారి, మనోరమ, సుజాతమ్మ, అరుణమ్మ, గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## కలిగిరిలో ఎమ్మార్పీఎస్ సంబరాలు



**కలిగిరి, ఆగష్టు2, ప్రభాతవార్త;** 30సంవత్సరాల సుదీర్ఘ పోరాట పరిమతో సాదించకున్న యంఆర్‌పియస్ యస్సీ రిజర్వేషన్‌కి గుర్తుగా శుక్రవారం యంఆర్‌పియస్‌నాయకులు కలిగిరిలో సంబరాలు జరుపుకున్నారు.ఈసందర్భంగా బారీ కేక్‌ను కట్‌చేసి అందరికీ తీపిని తినిపించితమ ఆనందాన్ని పలువురితో పంచుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యంఆర్ పియస్ వ్యవస్తాపకులు మంద్రక్రిష్ణమాదిగ నాయకత్వంలో యస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాదనకై గత 30సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేయడం జరిగిందన్నారు.దేశ చరిత్రలో ఈవిదమైన ఉద్యమం సుదీర్గకాలం సాగించిన చరిత్ర ఇక్క మంద్రక్రిష్ణమాదిగకే దక్కిందన్నారు. దాని పలితంగా డిల్లీ లోని సుప్రీంకోర్టునేడు యస్సీ ర్గీకరణకు అనుకూలంగా తీర్పునివ్వడంతో ఆ ధర్మాసనం ఇచ్చిన తీర్పునుస్వాగతిస్తూ కలిగిరిలో సంబరాలు జరుపుకోవడం జరిగిందన్నారు.ఇంతటి విజయానికి కారణమైన తమాయకుని చిత్రపటానికి యంఆర్‌పియస్ ఆద్వర్యంలోపాలాబి షేకం చేయడం జరిగిందన్నారు.

## నేడు మండల సర్వసబ్య సమావేశ

**కలిగిరి, ఆగష్టు2, ప్రభాతవార్త;** కలిగిరి మండల సర్వసబ్యసమావేశం నేడు(శనివారం)జరుగుతుందని కలిగిరి మండల యంపిడిఓ రంగసుబ్బరాయుడు ఓప్రకటనలో తెలిపారు.మండలంలోని వివిధసమస్యలు, అబివృద్దిపనులపై సమీక్షా సమావేశాలు ఉంటాయన్నారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని పంచాయితీల సర్పంచిలు, యంపిటిసి సబ్యులు, జడ్పీటిసి సబ్యులు అన్ని స్తాయిల అధికారులు. ప్రజాప్రతినిదులు తప్పక హాజరుకావాలన్నారు.ఉదయం 10గంటలకు సర్వసబ్యసమావేశ జరుగనుందని యంపిడిఓ తెలిపారు.మండల సమావేశానికి యంఎల్‌ఏ రాక; కలిగిరిమండల సర్వ సబ్య సమావేశానికి ఉదయగిరి శాసన సబ్యులు కాకర్ల సురేస్ హాజరు కానున్నట్లు తెలుగుదేశంపార్టీ మండల కన్వీనర్ బిజ్జం క్రిష్ణారెడ్డి తెలిపారు.శనివారం ఉదయం 10గంటలకు జరిగే ఈ సమావేశంలో యంఎల్‌ఏ పాల్గొంటారన్నారు.